నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
బుధవారం, 12 నవంబర్ 2025
పేజీలు 16







శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్

## మెగా క్లస్టర్ రాకతో
# తలరాతలు మారేనా?

- ధర్మవరం నేతన్నల్లో గంపెడు ఆశలు
- సబ్సిడీపై పలు చేనేత పరికరాలు
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అమలుపై దారుణం

- నేతన్నలకు డిజైనింగ్ సాంకేతిక పరిజ్ఞానం పై ప్రత్యేక శిక్షణ
- ప్రభుత్వం అధికారులు పారదర్శకంగా పనిచేస్తేనే సత్ఫలితాలు

- క్లస్టర్ సాధింపు పై మంత్రి సత్యకుమార్ కు సర్వత్ర ప్రశంసలు
- సవ్యంగా నడిపితేనే నేతన్నలకు న్యాయం చేనేత కార్మిక సంఘాలు



చేనేతకు పుట్టినిల్లు అయిన ధర్మవరానికి చేనేత మెగా క్లస్టర్ మంజూరు పట్ల చేనేత వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి సాధించి పెట్టారు. అయితే ఏదైనా పథకం నిర్వీర్యం కాకుండా వాటిని అసలైన అర్హులకు చేర్చాలంటే పాలకులు ప్రభుత్వం నీతి నిజాయితీగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు స్వలాభాన్ని పక్కనపెట్టి పారదర్శకంగా నిష్పక్షపాతంగా పనిచేస్తే ప్రతి పేద ఆర్థికంగా ఎదిగి తన నైపుణ్యత శక్తితో స్వయం సమృద్ధిని సాధించగలడు. అదే అధికారులు నిబంధనలు తుంగలోద్దెక్కి గతి తప్పితే వ్యవస్థ మొనగడకే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం కూడా లేకపోలేదు. అందుకే ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు రావాలన్న అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది.

04



### రైతులు నష్టపోకుండా
## సరైన పరిహారం అందించేందుకు
# చర్యలు తీసుకోవాలి..
### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఎనర్జీ ట్రాన్స్మిషన్ టవర్స్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కనేకల్, బొమ్మనహాల్, ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, ఎల్లనూరు, రాయదుర్గం, డి.హీరేహాల్ మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్మిషన్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అనంతపురం – కడప ట్రాన్స్మిషన్ లైన్ నిర్మాణం చేయడం జరుగుతోందని, ఇందులో భూములు కోల్పోతున్న ప్రాంతానికి పరిహారం నిర్ణయించేందుకు సమావేశం నిర్వహించారు. ఎల్లనూరు, పుట్లూరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, తదితర మండలాల్లో హార్టికల్చర్ పంటలు ఎక్కువగా ఉన్నాయని, రైతులు నష్టపోకుండా సరైన పరిహారం అందించేందుకు కంపెనీ ప్రతినిధులు, ఆయా మండలాలతో తహసీల్దారులు సమన్వయం చేసుకొని సర్వే చేసి నివేదిక అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ సురేష్, ఆయా మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




తహసిల్దార్ కార్యాలయం ఫైల్ ఫోటో

### రెవెన్యూ సిబ్బందిలో కొరవడిన ఐక్యత
### చోద్యం చూసిన సహ ఉద్యోగులు

## రాప్తాడులో పని చేయలేం బాబోయ్ అంటున్న
# వీఆర్వోలు

గత కొన్ని రోజుల క్రితం వీఆర్వోని అసభ్య పదజాలంతో దూషించిన తెదేపా నాయకుడు

ఏడుగురు వీఆర్వోలతోనే మండల రెవెన్యూ పాలన

కార్యాలయాల చుట్టూ తిరిగితున్న రైతులు ప్రజలు

పాలకులు ,ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్న మండల ప్రజలు

రాప్తాడు మేజర్ న్యూస్

రాప్తాడులో వీఆర్వోలు పనిచేయలేం బాబోయ్ అంటున్నారు గత నాలుగు నెలలుగా మండలంలోని నాలుగు మేజర్ పంచాయతీల్లో వీఆర్వోలు లేక ఇన్చార్జిలతో కాలం వెళ్లదీస్తున్నారు ముఖ్యంగా మేజర్ పంచాయతీల్లో విఆర్వోలు పనిచేయకపోవడానికి కారణం రాజకీయ, అధికారుల వత్తుల్లే కారణమని ప్రధానంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

02



## ప్రజల ప్రాణాలతో
# చెలగాటమా..?

### సమస్యకు బాధ్యులు ఎవరు...?



నేషనల్ హైవే అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం..

అధికారుల నిర్లక్ష్యానికి పంచాయతీ నిధులు దుర్వినియోగం

తాడిపత్రి, మేజర్ న్యూస్

ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటూ నేషనల్ హైవే అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి నుండి గుత్తి జాతీయ రహదారి నిర్మాణ సమయంలో చుక్కలూరు గ్రామానికి ఇరువైపులా మురుగునీటి కాలువలు ఏర్పాటు చేశారు. అయితే వాటి నిర్మాణం ఇంటి నివాస స్థావరాల వరకే నిర్మాణం చేపట్టారు. ఏర్పాటుచేసిన మురుగునీటి కాలువల వసతి ఎలా ఉందంటే ప్రవాహానికి వీలు లేకుండా నిర్మాణం చేపట్టారు.

02

## బద్దేనాయక్ సేవలకు సిఐడి ఐపీఎస్ సైదులు ప్రశంసలు

### మీ సేవలు మరింత మందికి చేరువ కావాలి

**ఇన్ఫిటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కర్ణాటకలో ప్రశంసలు.... సిఐడి ఐపీఎస్ సైదులు**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ఇన్ఫిటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలకు కర్ణాటక సిఐడి ఐపీఎస్ సైదులు ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవకులకు కనివిని ఎరుగని రీతిలో అరుదైన గౌరవం దక్కింది. మంగళవారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ సేవలకు సిఐడి కార్యాలయంలో ఐపీఎస్ సైదులు ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా.. సిఐడి ఐపీఎస్ సైదులు ట్రస్ట్ చైర్మన్ తో మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని ఎంతోమంది అభాగ్యులకు, నిరుపేదలకు సేవలు అందించడం, కష్టాల్లో ఉన్న అభాగ్యులకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేయూతను అందించడం గర్వకారణం అన్నారు. రాబోయే రోజుల్లో నాకు వచ్చే జీవితంలో కొంతవరకు ఇన్ఫినిటీ ట్రస్ట్‌కు ఆర్థికంగా చేయూతనందించి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ లో భాగస్వాములు అవుతానని సిఐడి ఆఫీసర్ సైదులు పేర్కొన్నారు. అనంతరం చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ని ఉన్నతమైన స్థాయిలో పనిచేస్తున్న సిఐడి అధికారి సైదులు గొప్ప మనసుతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ లో భాగస్వాములు కావడం, సామాజిక సేవకు ముందు రావడం గర్వకారణమన్నారు. అత్యున్నతమైన సామాజిక సేవలు అందించే వ్యక్తుల స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమం చేపడుతున్నామని చైర్మన్ బద్దే నాయక్ అన్నారు.

## చింత చెట్ల వేలం



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు గ్రామంలో మంగళవారం సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి గోవిందు ఆధ్వర్యంలో చింత చెట్ల వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో పెద్దన్న కుమారుడు మారుతీ 59.000 వేల రూపాయలకు చింత చెట్ల ను వేలం పాట లో దక్కించుకోవడం జరిగింది. ఈ ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగించు కోవడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ఊరల కుమార్ కార్యదర్శి గోవిందు గ్రామస్తుల సమక్షంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలం పాట దారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కౌశల్ క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగల వంక ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి సందీప్, క్విజ్ పోటీలలో, పోస్టర్ పోటీలలో హరిత జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారని, పోటీలను రాష్ట్ర విద్యాశాఖ వారు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు రఘురాం తెలిపారు. ఈ విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సూరిబాబు, వెంకటరామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వనజ, రజిని, శంకర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, చితప్ప, యు.శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్ అభినందిస్తూ బహుమతులను అందజేశారు.

## సస్య రక్షణతో అధిక దిగుబడులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని దోసలోడికి మరియు సంఘాల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి డి లీనా వసుంధర ఆధ్యర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా కంది, వరి, మొక్కజొన్న మరియు చామంతి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. నివారణకు ప్లేథోరా అనే మందును 350 ఏం ఏల్ ను ఒక ఎకరానికి రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పది రోజులకు ఒకసారి ఆరు సార్లు పిచికారి చేసుకొని పురుగు ఉద్ధతిని తగ్గించుకొని దిగుబడులు సాధించవచ్చును. మొక్కజొన్న పంటలో ఈ మాయతిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు 2 లీటర్ నీటికి కలిపి లార్వాల నివారణకు పిచికారి చేయాలి, ఇమిడాక్లోప్రిడ్ 0.3 గ్రామ్స్ అసిటోమి ప్రైడ్ ఒక లీటర్ నీటికి కలిపి రసం పీల్చే పురుగుల నుండి కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రాజ్యలక్ష్మి, రైతులు లాలిరెడ్డి, నాగేశ్వర, లక్ష్మీదేవి, ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

▸▸ మొదటి పేజీ తరువాయి

సంవత్సరాలు గడిచే కొద్దీ మురుగు వ్యర్థాలు పేరుకు పోయి, మురుగు నీటి ప్రవాహం కాలువల చివర్లో ఉన్న ఇంటి నివాస పరిసరాలకు చేరుతుంది. దీంతో తీవ్ర దుర్వాసన, అధిక దోమల బెడద ఏర్పడి ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారు. అలాగే కొద్ది రోజుల క్రితం పాఠశాలలో మురుగు వ్యర్థాలు పూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏది ఏమైనా నేషనల్ హైవే అధికారులు వారి ఆలోచనకు అనుగుణంగా మురుగునీటి కాలువల నిర్మాణం జరిగిందని గ్రామ ప్రజలు విమర్శలు గుమ్మరిస్తున్నారు. ఇక సచివాలయ అధికారులు సమస్య పరిష్కారానికి ఏది చేసినా అది తాత్కాలికంగానే నిలుస్తుంది. అలాగే పూర్వం నీటి ప్రవాహానికి ఊరి బయట ఉన్న రోడ్డుకు విరువైపు కాలువలు ఆక్రమణకు గురి అయ్యే ప్రమాదం చాలా వరకు ఉందని, అధికారులు మేలుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో నివసిస్తున్న వేలమంది ప్రజలు కూలి,నాలి చేసుకుంటూ కడుపు నింపుకొని జీవిస్తున్నారు. మా ప్రాణాలకు బాధ్యులెవరు అంటూ ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యానికి పంచాయతీ నిధులు దుర్వినియోగం :** అధికారుల నిర్లక్ష్యానికి పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని చెప్పవచ్చు. చుక్కలూరు గ్రామంలో మురుగునీటి కాలువలు మునిగిపోయి. మురుగునీరు, వ్యర్థాలు నివాస స్థావరాల పరిసర ప్రాంతాల్లో నిలిచిపోతున్నాయని గ్రామస్తుల ఆవేదన చెందుతున్నారు. దీంతో సమస్య తాత్కాలిక పరిష్కారం కోసం పంచాయతీ నిధుల ద్వారా పరిష్కారం చూపుతున్నట్లు



అధికారులు తెలిపారు. ఈ మేరకు సచివాలయ సెక్రటరీ, సర్పంచ్ జెసిపి ని ఏర్పాటు చేసి దాదాపు 400 అడుగులు మట్టి తవ్వకంతో (బాలరాజు కాలువ వరకు ) మురుగునీరు ప్రవాహానికి కాలువను ఏర్పాటు చేశారు. దీంతో గుడ్డి కన్నా మెల్ల మేలు అనే ధోరణిలో మురుగు సమస్య పరిష్కారమైందని గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ కాలువ తీవ్ర వర్ష ప్రభావంతో పూడే ప్రమాదం ఉందని అంటున్నారు. గ్రామ అభివృద్ధి కోసం వాడే నిధులు అధికారుల( ఎన్. హెచ్ )నిర్లక్ష్యానికి దాదాపు లక్ష రూపాయల వరకు దుర్వినియోగం అయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగునీరు ప్రవాహానికి శాశ్వత పరిష్కారం కోసం నేషనల్ హైవే అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్య పునరావతం కాకుండా డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేస్తే పరిష్కారం అవుతుందని కోరుతున్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ వరకు కూడా తీసుకెళ్లడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఎంత మేరకు నేషనల్ హైవే అధికారులు ముందుకు రాకపోవడంతో తీవ్రమైన మురుగునీటి సమస్య పరిష్కారం కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని గ్రామ పెద్దలు, అధికారులు తెలిపారు.సమస్య పరిష్కారం కోసం చుక్కలూరు ఇంచార్జ్ నాగరాజు, బుడిగి శంకర్, దార ఆదినారాయణ, తలారి శంకర్, దార ఆది, నాగార్జున, రామంజి తదితరులు సహకరించినందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## పాల్తూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### వరి పంట పొలాలను పరిశీలించిన ఏవో హెచ్. పెన్నయ్య




విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలోని పాల్తూరు గ్రామంలో రైతులు సాగుచేసిన వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంగళవారం గ్రామంలో ఏవో హెచ్. పెన్నయ్య పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కోతకొచ్చిన వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని, పంట దిగుబడి ఎకరాకు 35 నుంచి 40 బ్యాగులు చొప్పున వస్తుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏవో పప్పుశనగ పంటను పరిశీలించి పంట సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. శనగ పంటను పచ్చ పురుగు ఆశిస్తుందని, పురుగు నివారణకు వేప నూనె 10000 పి పి పి ఎం 5 ఎమ్ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. క్యూనల్ పాస్ లేదా క్లోరో 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కుల్లాయి నాయక్, రైతులు గంగన్న, వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధుల బహిష్కరణ




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు విధులు బహిష్కరణ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఏ రాజశేఖర్ అనే న్యాయవాదిపై 7 -11-2025న పుత్తూరు కోర్టు ప్రాంగణంలోని ప్రత్యర్థి క్లైంట్ కారుతో గుద్ది హత్యాయత్నానికి పాల్పడడానికి నిరసిస్తూ 11 -11- 2025 మరియు 12 -11-2025, రెండు రోజులు పాటు గుంతకల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్టు గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు సి వెంకటేశ్వర్లు, భాస్కర్ గౌడ్, వెంకట్ నాయుడు, ఆర్ బడే సాబ్, గోపాలకృష్ణ, గురు ప్రసాద్, మద్దికేర వెంకటేశులు, చంద్రశేఖర్, తిమ్మప్ప, ఈదురువలి, శివరావు, నరసింహారావు, మస్తాన్, పార్వతి, తదితర న్యాయవాదులు మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థించింది. పోలీస్ సూపరింటెండెంట్ తక్షణమే సమర్థవంతమైన విచారణ జరిపి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు కంటి పరీక్షలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు డాక్టర్ కార్తీక్ రెడ్డి, కంటి వైద్య సహాయకురాలు కన్యాకుమారి, సిహెచ్ఓ పద్మావతి, పిహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్వైజర్లు వెంకటరమణ, ఏఎన్ఎం రాధమ్మ పాల్గొని వీరి ఆధ్వర్యంలో మంగళవారం కేజీబీవీ పాఠశాల నందు 280మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 35మంది విద్యార్థులకు దగ్గర చూపు, దూర చూపు సమస్యలు ఉండటంతో వీరికి కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ కార్తీక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ నాగరత్నబాయి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో తప్పిన ప్రమాదం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు కృష్ణ స్వామి ట్రాక్టర్లలో మొక్కజొన్న గడ్డి వేసుకొని గ్రామంలోకి వస్తుండగా కరెంట్ వైర్లు గడ్డికి తాకి మంటలు చెల్లరేగాయి, కాలనీవాసులు గమనించి గడ్డిని అన్లోడ్ చేయించి మంటలు ఆర్పడం జరిగింది. లేదంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని రైతు గ్రామస్తులు తెలిపారు. సంవత్సరం క్రిందటే గ్రీవెన్స్ సెల్ లో గ్రామంలో వైర్లు క్రిందకి ఉన్నాయని తెలిపిన అధికారులు పట్టించుకోలేదని రైతు, గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు.

## నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మహిళలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని నీటి సమస్యను పెద్ద సంఖ్యలో మహిళలు వెళ్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు సమస్యను పరిష్కరించారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో వెళ్లి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ గోడన్ కాలనీ వాసులు మాట్లాడుతూ కొద్దిరోజుల నుండి మా కాలనీలో నీరు సకాలంగా అందక చాలా ఇబ్బందులు పడ్డామని, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గజ గౌరీ అమ్మవారి నిమజ్జనం.



బొమ్మనహ మేజర్ న్యూస్: బొమ్మనహాల్ మండలంలోని ఉద్దేహాల్, ఉంతకల్లు, శ్రీధరఘట్ట గోవిందవాడ, బల్లనగుడ్డం, కలవల్లితో పాటు పలు గ్రామాలలో సోమవారం, మంగళవారం తెల్లవారుజామున శ్రీ గజ గౌరీ అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. **ఊరేగింపులో ఉత్సాహం:** అమ్మవారి నిమజ్జనాన్ని పురస్కరించుకుని గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబై, జాజిపూలు, కొబ్బరికాయలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పుల మోగింపు, సాంస్కృతిక వాతావరణంతో గ్రామాలు జాతరను తలపించాయి, సందడిగా మారాయి. పురుషులు, యువతులు, బాలబాలికలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామ వీధుల గుండా అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి, అనంతరం చెరువు చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేశారు. **శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థన:** గజ గౌరీ అమ్మవారి పూజలతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం కలగాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. పూజల అనంతరం మహిళలు పరస్పరం తాంబూలాలు పంచుకున్నారు. ఈ వేడుకతో గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడింది.

## కేజీబీవీలకు ల్యాబ్ పరికరాలు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ప్రయోగశాల పరికరాలను జిల్లాలోని 9 బైపీసీ, 5 యం.పి.సి గ్రూపు కలిగిన కేజీబీవీలకు బాటనీ కు సంబందించి 74 రకాలు, జువాలజీ కు సంబంధించి 96 రకాలు, ఫిజిక్స్ కు సంబంధించి 67 రకాలు, కెమిస్ట్రీ ల్యాబ్ కు సంబంధించి 117 రకాల ప్రయోగశాల సామాగ్రి ను ఎస్ పి డి సమగ్ర శిక్ష, విజయవాడ వారు సప్లై చేయడం జరిగినదని ఏపీసి సమగ్ర శిక్ష పి. శైలజ తెలియజేశారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.

**బొమ్మనహాల్ మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నెమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూల విరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. జిల్లా నల్ల మూలల నుంచే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకుడు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎన్జీవో మహిళా విభాగ అధ్యక్షురాలిగా చంద్రకళ



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాయదుర్గం యూనిట్ మహిళ విభాగం అధ్యక్షులుగా ఎస్కే. చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని సమైక్యాంధ్ర భవన్లో నేడు జరిగిన ఎన్నికల్లో జిల్లా మహిళా అధ్యక్షులు జిమ్మిలా బేగం ఎన్నికల నిర్వహించారు జీ శ్వేత( సచివాలయం), ఎం. లిజీ( మున్సిపాలిటీ) సుచిత్ర (స్టాంప్స్ అండ్ రిజిస్టర్) ఎం. కోల్లమ్మ( ఆరోగ్యశాఖ) బి సరోజ( సచివాలయం) డి ఉమారాణి( శిశు సంక్షేమ శాఖ) కార్యవర్గం ఎంపికైనట్లు ఎన్నికల అధికారి జెమిలా బేగం, రాయదుర్గం ఎన్జీవో అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రకటించారు. మహిళా ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు చేస్తానని అధ్యక్షులు చంద్రకళ తెలిపారు.

## కుంటుమారమ్మకు ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన వెలసిన కుంటూ మారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి తెల్లవారు జామున అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం తైలాభిషేకం గంగాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు అనంతరం పూజలు నిర్వహించే మహా మంగళారతులు అందించి భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకునేందుకు కర్ణాటక కు సంబంధించి చుట్టుపక్కల గ్రామాల నుండి బళ్ళారి నగరం నుండి రాయదుర్గం పట్టణం నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై బుధవారం గుంతకల్ లో చేపట్టే ప్రత్యేక విద్యుత్ ఆదాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు ఏఈ షఫీద్దీన్ తెలిపారు గుంతకల్ గుత్తి డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కారం చేయుటకు ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో గుంతకల్లులోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఆవరణంలో ప్రత్యేక ఆదాలను కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు వినియోగదారులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలపై రాతపూర్వకంగా తెలియజేయుటకు అవకాశం అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాప్తాడులో పని చేయలేం బాబోయ్ అంటున్న వీఆర్వోలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏడుగురు వీఆర్వోలతోనే మండల పరిపాలన మొత్తం సాగుతోంది వీఆర్వోల కొరతతో మండల ప్రజలు రైతులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనికి తోడు రెవెన్యూ అధికారులపై కొందరు తెదేపా నాయకులు బహిరంగగానే అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు గత గత కొన్ని రోజుల క్రితం వీఆర్వో ని తాసిల్దార్ కార్యాలయంలోని సహ ఉద్యోగుల మధ్యనే అసభ్య పదజాలంతో దూషించిన సంగతి సహ ఉద్యోగులందరికీ తెలుసు కానీ ఈ విషయంపై మౌనంగా ఉన్నారే తప్ప ఎవరు స్పందించలేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు రెవెన్యూ సిబ్బంది లో ఐకృత లేదని ఈ సంఘటన నిరూపిస్తోంది ఇలాగే కొనసాగితే సిబ్బందిపై దాడులు చేసిన అడిగే వారు లేరని కొంతమంది రెవెన్యూ సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకులు చొరవ తీసుకొని రెవిన్యూ పాలనను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు ఆశిస్తున్నారు. అసలు ఉద్యోగుల్లో ఐకృత ఎందుకు లోపించింది అని అంశంపై మరో కథనంలో వివరించేందుకు సూర్య కృషి చేస్తుంది.





## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎస్సైలు ధరణి బాబు, కాటయ్య

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఎస్సై ధరణి బాబు, కాటయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ప్రశంస పత్రం అందుకున్నారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలు, కేసుల దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ అభినందనలతో ఈ పత్రం అందుకున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పాల్గొన్నారు.

## ఏపీ వైయస్సార్ టిప రాష్ట్ర కమిటీలో అనంత నుండి పలువురికి చోటు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వైయ స్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురికి స్థానం కల్పించడం పట్ల జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా పి. అశోక్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు గా కె. గోవిందరెడ్డి, ఎ. రాధాకృష్ణ రెడ్డి లను అనంతపురం జిల్లా నుండి ఉపాధ్యక్షులు గా జి. వెంకటరమణ ,సహకార్యదర్శి గా కె. గంగాధర్ రెడ్డి, సత్యసాయి జిల్లా నుండి ఉపాధ్యక్షులు గా పి. రవీంద్రరెడ్డి, డి. శివయ్య గార్లను సహాయ కార్యదర్శిగా జె. రాజేష్ ను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ లో అధిక ప్రాధాన్యత కల్పించడం సంఘ అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని వారికీ శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఈ సందర్భంగా రాష్ట్రనూతన నాయకత్వం ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన అంశాలైన పిఆర్సి, డి ఎ లు, డి ఎ బకాయిలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

## ఎస్ పి చేతుల మీదుగా అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందుకున్న సి ఐ రామసుబ్బయ్య

### శాంతి భద్రతలను అదుపులో ఉంచినందుకు...



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, డ్రంకన్‌డ్రైవ్ తనిఖీ చేసి జరిమానాలు విధించడంలో ప్రతిభ చూపిన పెద్దవడుగురు సి ఐ రామసుబ్బయ్య ను ఎస్పీ జగదీష్ గారు ప్రశంసించారు. సి ఐ రామసుబ్బయ్య లాగా విధి నిర్వహణ లొ అకింత భావం తో పని చేయాలని సూచించారు. అప్రిసిషన్ సర్టిఫికెట్ కి ఎంపికి అయినా రామసుబ్బయ కి ప్రశంషా పత్రాన్ని అందచేశారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దవడుగూరు ప్రజానీకం మా సి ఐ సార్ గారి సర్టిఫికెట్ రావడం చాలా ఆనందగా వుంది అని తెలిపారు ఈ సందర్భంగా సి ఐ సార్ గారికి అభినందనలు తెలియజేశారు.

## గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హై రిస్క్ గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేశారు. గర్భస్థ సమయంలో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ గర్భిణీలు తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్డు మిళితమైన భోజనాన్ని ఆహారంగా తీసుకోవాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ నెలలు నిండకుండానే పిల్లలు జన్మిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గుర్తు చేశారు. మంచి ఆహారం, తగిన శారీరక, మానసిక ప్రశాంతత, వ్యాయామం లాంటివి అనుసరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లు రాకుండా చూసుకోవాలని, పిల్లల మధ్య ఎడం పాటించాలని చెప్పారు. హాజరైన గర్భవతులకు హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్టాఫ్ నర్స్ సునీత ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించి, వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు అనిత, జీనతున్నిసా, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ఎల్టి ప్రసాద్, సూపర్వైజర్ స్వర్ణలత, సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## ఉప ఖజానా కార్యాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య ...



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేగవంతంగా పనులను చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఓ లు లక్ష్మి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉదిరిపికొండలో పొలం పిలుస్తోంది కార్యక్రమం..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్.



**కూడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రం సమీపంలోని ఉదిరిపికొండ రైతు సేవా కేంద్రంలో మంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు పంటలలో తెగుళ్ల నియంత్రణ, పంట నమోదు,క్రాప్ బుకింగ్, ఈ కేవైసీ పంటల పోషక నిర్వహణ న్యూట్రింట్ మానేజ్మెంట్,పై అవగాహన రైతులకు తెలియజేశారు. ప్రత్యేకంగా ఆముదం కస్టర్ పంటలో పచపురుగుపొగాకు లద్దె పురుగు నియంత్రణ కోసం ఎమామెక్టిన్ బెంజోయేట్ ఏమమేక్టిన్ బెంజాస్తే 100 గ్రాములు ఎకరాకు 200 లీటర్ నీళ్లలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి, అలాగే కంది రెడిగ్రామ్పంటలోచీడపురుగుల నియంత్రణ కు సరైన మందుల వినియోగం గురించి రైతులకు వివరించారు.సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవడం, సేంద్రియ ఎరువుల ప్రాధాన్యతపై సూచనలు రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పట్టణ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డి.యం.ఎచ్.ఓ డా. ఈ.బి.దేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి అనంతపురం పట్టణం లోని నాయక్ నగర్, హమాలీ కాలని, అధిమూర్తి నగర్ లలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనికీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో అందించే వివిధ వైద్య సేవలకు సంబంధించి న రికార్డ్స్ ను , వైద్య కేంద్రంలో అందించే మందులను, పరిశీలించడం జరిగింది. అదేవిధంగా సిబ్బంది వివరాలను వారి హాజరు ను పరిశీలించారు ప్రతి వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని ఉదయం 9 గం నుండి 5 గం వరకు తప్పని సరిగా ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు అలాగే వైద్య అధికారులకు మరియు సిబ్బందికి వైద్య సేవలుకు సంబంధించి పలు ఆదేశాలు ఇచ్చారు ముఖ్యంగా తల్లి బిడ్డ కు సంబంధించి న వైద్య సేవలను పక్కగాఅందించాలని సెడ్యూల్ ప్రకారం ప్రతి గర్భిణి స్త్రీ కి మరియు పుట్టిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందించాలని ఆదేశించారు. అలాగే కాలాను గుణముఖ వచ్చు వ్యాధులను నియంత్రించాలని, వైద్య కేంద్రం లో అందించే అన్ని వైద్య పరీక్షలు చేయాలని అలాగే, ప్రజలకు అన్ని వ్యాధుల కు సంబంధించి సంపూర్ణంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## విద్యుత్ ప్రధాన కార్యాలయంలో మౌలానా జయంతి వేడుకలు

### అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించిన ఎస్ ఈ శేషాద్రి శేఖర్



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : భారతదేశ స్వతంత్రానికి విశేష కృషి చేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలు కొనసాగించాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ అన్నారు. మంగళవారం అనంతపురం విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో మౌలానా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఎస్ ఈ ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీతో కలిసి మౌలానా ఆజాద్ అనేక ఉద్యమాల్లో పాలుపంచుకున్నార న్నారు. అలాంటి మహనీయుల ఆశయాలు మనకి స్ఫూర్తిదాయకం కావాలని శేషాద్రి శేఖర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి ఈ రమేష్. ఏవో రాజశేఖర్. ఎస్ఏఓ రవికుమార్ మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో యూజీ ఎంబీబీఎస్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలు విడుదల

### విజయ దుందుభి మోగించిన వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రొఫెసర్లు.



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలోని యూజీ ఎంబీబీఎస్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలను మంగళవారం ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తొలి మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు ఇలాంటి విజయాలు ఎంతో స్ఫూర్తిని కలిగిస్తాయని ఆమె పిలుపునిచ్చారు. ఎంబిబిఎస్ 2024 బ్యాచ్ కు సంబంధించిన ప్రథమ సంవత్సరం యూజీ పరీక్షల ఫలితాలలో 94% వైద్య విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 17 మంది డిస్టింక్షన్ సాధించారు. యు జి ఎం బి బి ఎస్ 2023 బ్యాచ్ కు చెందిన ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 95% వైద్య విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 9 మంది డిస్టింక్షన్ సాధించారు. ఈ విజయ%శీ% సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల కు చెందిన వైస్ ప్రిన్సిపల్ మరియు ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్ షారోన్ సోనియా, మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ బి.శాంతి రెడ్డి, పెథాలజీ విభాగాధిపతి డాక్టర్ శివశంకర్ నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భవాని వైద్య విద్యార్థులను అభినందించారు.



# మెగా క్లస్టర్ రాకతో తలరాతలు మారేనా?

మొదటి పేజీ తరువాయి

స్వలాభాపేక్షతో సంబంధం లేకుండా కొందరు పేదలను ఆదుకోవడానికి ఎన్నో పథకాలు సాధిస్తుంటారు. అందులో ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ను ఒకరిగా చెప్పుకోవచ్చు. మంత్రి లాగే అందరూ ఆలోచిస్తే ఆ పథకం క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రతి పేదకు లబ్ధి చేకూరి స్వయం సమృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. చేనేత వృత్తిపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచి స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెగా క్లస్టర్ తీసుకురావడంలో మంత్రి కృషి మరువలేనిదని చెప్పొచ్చు. కూటమి ప్రభుత్వం వల్ల మంజూరైన క్లస్టర్ రాకతో మా తలరాతలు మారేనా నన్న గంపటి ఆశలతో నేతన్నలు ఎదురుచూస్తున్నారు. ఈ పథకం నిర్విఘ్నంగా అర్హులైన నేతన్నలకు చేరాలంటే అధికారులదే కీలకపాత్ర. పథకాన్ని సాధించడం వేరు సాధించిన పథకాన్ని కొనసాగించడమే కష్టతరంగా ఉంటుంది. ఈ ఆటుపోటును ఎదుర్కొని పథకాన్ని విజయవంతం చేసినప్పుడే వాటికి సార్థకత లభిస్తుంది.

### క్లస్టర్ లక్ష్యం...

చేనేత మెగా క్లస్టర్ కింద ఒకే చోట (సమూహం) 500 మంది వరకు చేనేత కార్మికులు ఉన్న సమూహాలకు అవసరాల ఆధారంగా సహాయం అందిస్తుంది. రాష్ట్రాలను బట్టి లేదా పథకాల పున: రూపకల్పనను బట్టి మారే అవకాశం ఉంటుంది.

### చేనేత క్లస్టర్ వల్ల ప్రయోజనాలు ఇవే..

ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు వల్ల పలు ప్రయోజనాలు చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కార్మికుల సమూహాలు (గ్రూపులు) అభివృద్ధి చేసి స్వయం సమృద్ధి సాధించడానికి మరియు పోటీ పడడానికి డిజైనింగ్ సాంకేతిక పరిజ్ఞానం అందించడం జరుగుతుంది. సంక్షేమాన్ని పెంచడంలో భాగంగా చేనేత ముడిసరుకు సమకూర్చడానికి ఉపకరిస్తుంది.

### సిడిపి కింద కార్మికులకు అందించే ముడి సరుకు పనిముట్లు...

క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (సిడిపి) కింద కొత్త మగ్గాలు సామగ్రి ఉపకారణాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించడానికి మెగా క్లస్టర్ ఎంతో ఉపకరిస్తుంది. క్లస్టర్ నుంచి వచ్చే పథకాలకు లబ్ధిదారులు 10 శాతం ఇవ్వగా కేంద్ర ప్రభుత్వం 90శాతం సబ్సిడీపై అందిస్తుంది. క్లస్టర్లు కార్మికుడు తన వృత్తిని కొనసాగించడం కోసం వ్యక్తిగత వర్క్ షెడ్లు నిర్మాణం కోసం రూ.లక్ష రూపాయలు పూర్తి సబ్సిడీపై అందిస్తుంది. బిపిఎల్ ఎస్సీ ఎస్టీ మహిళలు ట్రాన్స్ జెండర్స్ వంటివారికి 100శాతం సబ్సిడీపై షెడ్లను అందిస్తుంది.

### నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ...

నేతన్నలకు నైపుణ్యాభివృద్ధిని పెంచడం కోసం చేనేత మెగా క్లస్టర్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. రంగులు వేయడం (డయింగ్) కొత్త కొత్త డిజైన్లు తయారీ ఫ్యాషన్ డిజైనర్ల నియామకం ద్వారా ఆధునికంగా శిక్షణ ఇచ్చి నేతన్నలలో పనితీరును మెరుగుపరిచేందుకు కృషి చేయడం జరుగుతుంది. ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి టెక్నాలజీని అప్గ్రేడేషన్ కల్పిస్తుంది. అదేవిధంగా సాధారణ సౌకర్యాల కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తారు.

### మార్కెటింగ్ కోసం ఎగ్జిబిషన్లు....

మెగా క్లస్టర్ నుంచి తయారుచేసిన పట్టు చీరలు ఇతరత్రా తయారీ వస్తువులు అమ్ముకోవడానికి ఎగ్జిబిషన్లు మేళాలు ఇతర మార్కెటింగ్ కార్యకలాపాలకు క్లస్టర్ సహాయ సహకారాలు అందిస్తుంది. ఒక క్లస్టర్ కు కేంద్ర ప్రభుత్వం రూ. రెండు కోట్లు వరకు ఆర్థిక సహాయం అందించడానికి అనుమతి ఉంది. ప్రాజెక్టు అమలు వ్యవధి మొదటి విడత మంజూరైన తేదీ నుంచి మూడు సంవత్సరాలు కొనసాగుతుంది.

### అధికారులు నిర్వాహకులు పారదర్శకంగా పనిచేయకపోతే..

ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకగా తీసుకొని చేనేత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న అధికారులు నిర్వాకులు పారదర్శకంగా పనిచేయకపోతే ఆ పథకం నిర్వీర్యమైపోయే అవకాశం లేకపోలేదు. చేనేతలకు ఏర్పాటు చేసిన మెగా క్లస్టర్లు ఇప్పటివరకు ఎక్కడ కూడా సజావుగా జరిగిన దాఖలాలు కనుచూపుమేర కనిపించలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సైతం ఇప్పటివరకు సక్సెస్ అయిన దాఖలాలు లేవు. 10 సంవత్సరాల క్రితం ధర్మవరానికి రెండు క్లస్టర్లు వచ్చిన ప్రయోజనం సూన్యం. అధికారులు క్లస్టర్ నిర్వహించి నిర్వాకులు ఏకమై బినామీ పేర్లతో దోచేసిన సందర్భాలు లేకపోలేదు. మంత్రి సత్య కుమార్ ఈ క్లస్టర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి కార్మికునికి ఈ పథకం అందేలా కృషి చేస్తే పథకం తెచ్చినందుకు సార్థకత లభించే అవకాశం ఉంటుంది. లేదంటే అసలైన అర్హులకు మొండి చేయి చూపి పూర్తిగా అవినీతిమయంగా మార్చే అవకాశం లేకపోలేదు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్...



2024 సార్వత్రిక ఎన్నికలలో సత్య కుమార్ యాదవ్ నాన్ లోకల్ అభ్యర్థిగా ధర్మవరంలో పోటీ చేసి అందరి మనసులను ఆకట్టుకున్నారు. నియోజ కవర్గ ప్రజలు ఇచ్చిన ప్రేమాభిమానాలే ధర్మవరాన్ని అభివృద్ధి పరిచేలా ఆయనలో ఉత్సాహాన్ని నింపింది. తనను గెలిపిస్తే ధర్మవరానికి మెగా క్లస్టర్ను తీసుకువచ్చి నేతన్నలకు అన్ని విధాల ఆదుకోవడం లో భాగంగా ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని ఏడాదిన్నర సంవత్సరంలోపే సాధించి నేతన్నలకు బడా గిఫ్టును ఇచ్చారు. దీంతో ధర్మవరం ప్రజల్లో ప్రధానంగా చేనేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పథకాలు మరిన్ని తీసుకువచ్చి ధర్మవరాన్ని ఆర్థికంగా అభివృద్ధి పతం వైపు నడిపిస్తూ సర్వాంగ సుందరంగా తయారీకి తమ వంతు పాత్ర పోషించాలని పలువురు కోరుతున్నారు.

## రూ.92.5కోట్లతో పురం, అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్న ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 92.5 కోట్ల రూపాయలు విడుదల అయిన సందర్భంగా ఈ నెల 15, 16, 17వ తేదీన హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ భూమి పూజ చేయనున్నారని మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బాలాజీ సర్కిల్ వద్ద మునిసిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి భూమి పూజకు సంబంధించి తగు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ 92.5 కోట్ల రూపాయలు విడుదల అయిన సందర్భంగా మునిసిపల్ పరిధిలో ఉన్న అన్నీ వార్డులలో క్రొత్త రోడ్లు క్రొత్త కాలువలు, లైటింగ్ తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేట్ లను తయారుచేయడం జరిగినది. 92.5 కోట్ల రూపాయలకు సంబంధించిన పనులకు ఎమ్మెల్యే బాలకృష్ణ భూమి పూజ చేసిన తదనందరం పురంలో అన్ని వార్డుల నందు పనులు శరవేగంగా జరుగుతాయని, హిందూపురంను త్వరలోనే అభివృద్ధి వైపు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఈ దస్తగిరి, డీఈఈ మదన్ కుమార్, టీడీపీ నాయకులు అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపా ప్రథమ చికిత్స కేంద్రం సీజ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని సీపా ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబీదేవి మంగళవారం సాయంత్రం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో ఈబీదేవి మాట్లాడుతూ సీపా ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహణపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదుల మేరకు ఆర్.ఎం.పి ప్రథమ చికిత్స కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకుడు నిబంధనలు పాటించకుండా యాంటీబయాటిక్ సూదులు, మందులు వేయడం, సెలైన్ బాటిల్స్ పెట్టినట్లు తనిఖీల్లో స్పష్టమైనట్లు గుర్తు చేశారు. దీంతో నిర్వాహకునికి నోటీసు ఇచ్చి ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారిని ఈ భ్రమరాంబికా దేవి విలేకరులకు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్ జానకి రామయ్య ఆసుపత్రిని తనిఖీ చేశారు. జానకిరామయ్య ఆసుపత్రి యాజమాన్యానికి మెమో జారీ చేసినట్లు డి ఎం హెచ్ ఓ ఈబీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో నాగరాజు, హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

## మల్లమీదపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని మలమీదపల్లి గ్రామం నందు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి షాదాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏడిఏ సనావుల్లా హాజరయ్యారు. వరి పంట లో వచ్చే దోమపోటు, తెగుళ్ల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ విత్తనాలు ఉలవలు పంపిణీ 80% సబ్సిడీ తో రైతు సేవ కేంద్రాల్లో త్వరలోనే పంపిణీ కార్యక్రమం చేపడతామని, రవి వేరుశనగ విత్తన పంపిణీ కోసం ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే పంపిణీ చేపడతామని తెలిపారు. అదే విధంగా జిప్సం 195 రూపాయలు 50 కేజీల బ్యాగు అందుబాటులో ఉందని, రైతులందరూ తప్పనిసరిగా ఎకరాకు 4 బస్తాలు రబి వేరుశనగ కు జిప్సం వాడాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మనోహర్, అశ్విని, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## కొంకల్లు గ్రామం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

- హాజరైన వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



**గుడిబండ, రూరల్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్యం దూరమయ్యే ప్రమాదం ఉందని, కళాశాల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలను వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప ప్రజలకు వివరించారు. మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో మంగళవారం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత వైస్సార్సీపీ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించడనికి వాలంటీర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేశారన్నారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు సచివాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.. కూటమి ప్రభుత్వం విద్య, వైద్యాన్ని వ్యాపారం చేస్తు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారన్నారు. . పీపీపీ విధానాన్ని రద్దు చేసేందుకే కోటి సంతకాల సేకరణ చేస్తున్నాము అని, కేంద్రం ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని చెప్పిందన్నారు. పీపీపీ విధానాన్ని రద్దు చేసేంతవరకు,పార్టీలకు అతీతంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని నాయనకులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణను నిరసిస్తూ నేడు మడకశిర పట్టణంలో ర్యాలీ చేపడతామన్నారు., ర్యాలీ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని సమన్వయకర్త ఈర లక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి ఎల్ యంజారేగౌడ్, సర్పంచ్ ఓబన్న, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, రమేష్, మాలింగప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజకుమార్, లింగరాజు, లోకేష్, సోమశేఖర్, చిత్రశేఖర్, నాగరాజు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థినులను ఘనంగా సన్మానించిన హెచ్ఎం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గ నంబులపూలకుంట మండలం లోని తూర్పునడంపల్లి ఉన్నత పాఠశా ల విద్యార్థినిలు శిరీష, రాధిక లు రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో ఎన్నికయ్యారు. వీరిలో వి. శిరీష జాతీయస్థాయి ప్రాబబుల్స్ ఎన్నిక కావడంతో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాధవాచారి, మహేశ్వర్ రెడ్డి, ఆనంద, రానా ప్రతాప్ , నజురు ద్దీన్, శీనా నాయక్ , సీతారత్న, సుభాషిని, శశికళ, విద్యార్థినిలను అభినందించివారికి దృశ్యాలు వాళ్ళు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన తూర్పు నడింపల్లి ఉన్నత పాఠశాల నుంచి వి శిరీష విద్యార్థిని జాతీయ స్థాయి ప్ర బబుల్స్ ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లాడ్జిలు ఫుల్

- 10 రోజుల ముందే అడ్వాన్స్ బుకింగ్‌లు
- 10 లక్షలకు పైగా భక్తులు రాక
- లాడ్జిలు దొరక్క పలువురు భక్తులు ఇబ్బందులు
- ట్రస్ట్ ఆధ్వర్యంలో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు
- పుట్టపర్తిలో పెరిగిన భక్తుల తాకిడి

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయి శత జయంతోత్సవాల సందర్భంగా భక్తుల సందడి రోజు రోజుకు పెరిగిపోతోంది. శతజయంతోత్సవాలు మరో పది రోజులు ఉండగానే దేశ విదేశీ భక్తులు భారీగా తరలివస్తున్నారు. శతజయంతోత్సవాలను సత్య సాయి ట్రస్ట్ భారీగా ఏర్పాటు చేస్తుండడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. భగవాన్ సత్యసాయి బాబా ను దర్శించుకోవడానికి కోసం భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే పుట్టపర్తి తో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దగ్గర ఉండే లాడ్జిలన్నీ నిండిపోయాయి. పది రోజులు ముందుగానే భక్తులు అడ్వాన్సు బుకింగులు చేసుకున్నారు. దీంతో పుట్టపర్తికి చేరుకునే భక్తులందరికీ విడిది సౌకర్యం కష్టతరంగా మారింది.



### జయంతి రోజు పది లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం....

భగవాన్ సత్యసాయిబాబా శతజయంతోత్సవాన్ని పురస్కరించుకొని 23వ తేదీన జయంతోత్సవాలను భారీ ఎత్తున జరప తలపెట్టారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న జయంతోత్సవాలకు దేశ విదేశాల నుంచి 10 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు ట్రస్టు సభ్యులు అంచనా వేస్తున్నారు. తగ్గట్టు ఏర్పాటు కూడా కొనసాగిస్తున్నారు. 13వ తేదీ నుంచి నారాయణ సేవ (అన్నదానం) నిర్వహించేందుకు ట్రస్టు సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 19వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి వస్తున్న సందర్భంగా ఇప్పటికే భారీ భద్రత ఏర్పాట్లను అటు పోలీసు యంత్రాంగం ఇటు ట్రస్ట్ సభ్యులు కొనసాగిస్తున్నారు. 22వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టపర్త వస్తున్న సందర్భంగా అందుకు తగ్గట్టు ఏర్పాట్లు సత్య సాయి ట్రస్ట్ చేస్తోంది. 18 తేదీ నుంచి సత్యసాయి జయంతోత్సవాలు ఆదికారికంగా కొనసాగనున్నాయి.

### పది రోజుల ముందే అడ్వాన్స్ బుకింగ్‌లు....

సత్య సాయి బాబా జయంతిని పురస్కరించుకొని భక్తుల తాకిడి పెరగడంతో పాటు భారీగా తరలివస్తుండడంతో లాడ్జిలన్నీ ఇప్పటికే నిండిపోయాయి. సత్య సాయి బాబా వంద జయంతిని సత్యసాయి ట్రస్ట్ భారీ ఎత్తున నిర్వహిస్తుండడంతో లాడ్జిలన్నీ నిండిపోయాయి. 10 రోజుల ముందే లాడ్జిలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో లాడ్జ యజమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పుట్టపర్తి లో 150 లాడ్జిల ద్వారా 1500 నుంచి 2000 దాకా అద్దె రూములకు పది రోజులు ముందుగానే అడ్వాన్స్ ఇచ్చి బుకింగ్ చేసుకున్నట్లు లాడ్జ యజమానుల ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా సూపర్ హాస్పిటల్ వద్ద కూడా లాడ్జిలన్నీ పూర్తిగా నిండిపోయాయి. ఇక్కడ కూడా దాదాపు 700 అద్దె గదులు ఉన్నట్లు భక్తుల ద్వారా తెలుస్తోంది. ఇందులో ఇప్పటికే హాస్పిటల్లో ఉండే పేషంట్లతో పాటు భక్తులు కూడా రాకతో సందడి నెలకొంది.



# ప్రజల పక్షాన నిలిచి పోరాడిన పార్టీ టిడిపి

- ◆ కష్ట పడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టు పెట్టుకొని కాపాడుకుంటాను
- ◆ 90వేల పైచిలుకు సభ్యత్వాలు ఉన్నాయంటే ఇది మన ఘనత
- ◆ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- ◆ యూనిట్ , క్లస్టర్, బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** ప్రజల పక్షాన పోరాడిన తత్వం గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని , పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నికైన క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట పార్టీ జెండాను ఆవిష్కరించి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మన నాయకత్వంలో మార్పు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 20 సంవత్సరాలు నాతో పాటు నియోజక వర్గంలో ప్రయాణం చేశారు. కష్టాల్లో ఉన్న నష్టాల్లో ఉన్న నాతోనే ఉన్నారు. క్లస్టర్ యూనిట్, బూత్ కన్వీనర్లు ఆశించేది గుర్తింపు గౌరవం మాత్రమే అని అందుకు అనుగుణంగా వారిని ఘనంగా సత్కరించామన్నారు. సాంకేతికత అనేది రాజకీయాల్లో ఒక భాగమైన పరిస్థితి అని ఇది మనందరం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కదిరి నియోజకవర్గంలో 90 వేల పైచిలుకు సభ్యత్వాలు ఉన్నాయంటే ఇది మన అందరం సాధించిన ఘనత అన్నారు. ఐవిఆర్ఎస్ అనేది పార్టీ ఆచరిస్తున్న విధానమని కష్టపడిన వారందరికీ సముచితమైన స్థానం కల్పిస్తామన్నారు. అపోహ లకు గురి కావద్దండి మీ కోసమే బతుకుతా మీతోనే ప్రయాణం సాగిస్తానన్నారు. ఎవరి పైన కోపం ద్వేషం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మన అంద రిపై బాధ్యత ఉందని అందరికీ మంచి చేస్తేనే రాజకీయ మనుగడ ఉంటుందని బలంగా ఆశిస్తున్నానన్నారు. మన ఊరి కోసం కష్టప డాలి మన ఊరు అభివృద్ధి కోసం పాటు పడాలి అనే నినాదంతో ముందుకు వెళుతున్నామన్నారు. నియోజవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా మన్నారు. రాయచోటి రోడ్డును పూర్తి చేశామన్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి చేసింది శూన్యం అని మనం అధికారంలోకి రాగానే తలుపుల మండలం లోని చెరువు లకు నీళ్లు ఇచ్చామన్నారు. గత పాలకులు గ్రామాలలో ఈజీఎస్ కింద కంకర వేసి బిల్లులు చేసుకుని వెళ్లిపోయారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసు కువెళ్లి ఆ రోడ్లును పూర్తి చేస్తామన్నారు. తప్పిదం మనది కాదు గత పాలకూలది అన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల అసంపూర్తి భవనాలు పూర్తి చేసి వచ్చే అకాడమిక్ సంవత్సరానికి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. త్వరలోనే బైపాస్ రోడ్డు ను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలను కొందరు తప్పుడుగా అర్థం చేసుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటివారు అన్ని పార్టీల్లో ఉంటారన్నారు.టిడిపి యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అద్భుతంగా పనిచేశారని అభినందించారని ఇది మన అందరి పట్టుదల కృషి ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి తెలిపారు. కార్యకర్తలు చేసే ప్రతి కష్టం గుర్తిస్తానని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఇది నా ముందున్న లక్ష్యం అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వి పవన్ కుమార్ రెడ్డి, బంగారు కృష్ణమూర్తి, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, బండారు మనోహర్ నాయుడు, ఎం ఎన్ ఖతాబ్, ఇనాయత్, రోద్దం బషీర్, మండలాల కన్వీనర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు

- 13వ తేదిన జరగనున్న ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి
- శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కమిటీల్లో స్థానం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్, మండల పార్టీ కమిటీలను ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 13న ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని ఆమె తెలిపారు. మంగళవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మండల, క్లస్టర్ నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 13వ తేదిన అనంతపురం బైపాస్, కక్కలపల్లి క్రాస్ లోని ఆర్ కన్వెన్షన్ నందు జరిగే సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కమిటీలలో ఎంపిక చేయబడిన సభ్యులందరూ వచ్చేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ కమిటీల్లో చోటు ఉంటుందన్నారు. పార్టీ అధిష్టానం కూడా ఐవీఆర్ఎస్ తో పాటు వివిధ మార్గాల్లో అన్ని పరిశీలించిన తర్వాతనే కమిటీలు ప్రకటిస్తోందన్నారు. కార్యకర్తలు జై కొట్టిన వారికే పదవులు ఉంటాయన్నారు. భవిష్యత్ లో ఈ కమిటీలు ఎలా పని చేయాలన్నది కూడా ఈ వేదిక ద్వారా దిశానిర్దేశం చేస్తామన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరగాలని శ్రేణులకు సూచించారు..

ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యునిగా నియమింపబడిన భూమే వెంకటనారాయణ ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. క్యాంప్ కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి తనకు పదవి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీలో ఇలాంటి పదవులు వస్తుంటాయని.. దీనిని అలంకారంగా కాకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయాలని సూచించారు..

# పార్టీ విధేయతకు పట్టం

**నూర్ బాషా సంఘం కార్పొరేషన్ డైరెక్టర్‌గా షరీఫ్ ప్రమాణం**
**-అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**
**షరీఫ్ కు అభినందనలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం తెలుగుదేశం పార్టీ నేత రాళ్లపల్లి షరీఫ్ కి రాష్ట్ర నూర్ బాషా సంఘం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపిక చేయడం జరిగింది. మంగళవారం విజయవాడలో నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ మీరా తో పాటు పలువురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో ధర్మవరం పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు షరీఫ్ కు డైరెక్టర్గా అవకాశం దక్కింది. ఈ పదవి రావడం వెనుక ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ నెపరిటాల శ్రీరామ్ కృషివల్లే సాధ్య అయింది. షరీఫ్ కి ఈ పదవి రావడం పట్ల టిడిపి శ్రేణులు , పార్టీ వీర విధేయులకు అధిష్ఠానం గుర్తించిందన్నారు. ధర్మవరం నుంచి టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకారానికి విజయవాడకు ఆయనతో పాటు వెళ్లారు. అనంతరం డైరెక్టర్ షరీఫ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ను మంత్రి చాంబర్లో కలిసారు. ఈ సందర్భంగా రాళ్లపల్లి షరీఫ్ ను మంత్రి సత్య కుమార్ యాదవ్ పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ధర్మవరం క్లస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరి, పరిశే సుధాకర్, సంద రాఘవ,చింతపులుసు పెద్దన్న, ఫణి కుమార్, జింకా పురుషోత్తం, కొత్తపేట ఆది, సాయి కృష్ణభీమినేని విజయ సారధి, ఏలుకుంట్ల రమణ పోతుకుంట రవి, ఆజాద్, చిగిచెర్ల రాఘవరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# 25మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సహాయం చేయడం మన బాధ్యత - హరీష్ బాబు**



**ధర్మవరం, రూరల్ మేజర్ న్యూస్** పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 25 మంది లబ్ధిదారులకు రూ.35,57,807 విలువైన చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పంపిణీ చేశారు. వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని హరీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజల ఆరోగ్యమే ప్రథమం అనే దృక్పథంతో ప్రభుత్వం అనేక ఆరోగ్య సేవా పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదవారికి తక్షణ వైద్య సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాం," అన్నారు."సమాజంలో నిస్సహాయులైన వారికి అండగా నిలబడి, వారి బాధలను తగ్గించడం సుస్థిర పాలనకు నిదర్శనం. ఎవరికైనా వైద్య సహాయం అవసరమైతే వారు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. మేము ప్రతి అవసరమైన కుటుంబానికి ప్రభుత్వ సహాయ పథకాల ద్వారా సేవలు అందేలా కృషి చేస్తాము," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ కన్వీనర్లు చంద్ర, జింక చంద్ర అంగజాల రాజు ,నారా కొండయ్య,సాకే ఓబులేసు, ఓం ప్రకాష్ గౌడ్, జమీర్ దాసు నాయక్ నబి రసూల్ పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డైరీలు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కోరెవాండ్ల పల్లి పంచాయతీ కేంద్రంలో మోడల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉద్యార్థులకు డైరీల పంపిణీ చేపట్టారు. ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ సహకారంతో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు స్కూల్ డైరీ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి, రాష్ట్ర హస్త కళ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మళ శ్రీధర్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగంలో నూతన ఆవిష్కరణలకు ఆద్యుడు మౌలానా



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** భారత విద్యారంగంలో నూతన విద్యావిధానాలకు ఆద్యుడు డా.మౌలా నా అబుల్ కలాం ఆజాద్ అని, విద్యారంగంలో ఎనలేని మార్పులకు వారు కృషిచేశారని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాలలో డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్,విద్యార్థులతో కలిసి అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్య అంటే కేవలం పుస్తకాలలో ఉండే చదువు మాత్రమే కాదని, విద్య విద్యార్థి ని ఒక ఆలోచనాపరుడిగా, నిత్య నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతికత అలవరచుకునే విధంగా ఉండాలని తెలిపారు. థియరీ కన్నా ప్రాక్టికల్ పరీక్షలు ఎక్కువగా జరిగినప్పుడే ప్రతి విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించగలుగుతాడు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్,ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాసులు,అకాడమిక్ ఇంచార్జ్ కృష్ణయ్య,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి

**-నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్**



**రాప్తాడు మేజర్ న్యూస్**:ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించండి అని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం డివిజన్, మండల పరిధిలోని గత మూడు నెలలుగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులకు సంబంధించి నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఆడిట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని విధుల్లో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమారి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ లోచర్ల,దొడగట్ట గ్రామాలలో "పొలం పిలుస్తోంది"



**రొద్దం, మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆర్ లోచర్ల మరియు దొడగట్ట గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మొక్కజొన్న కంది పంటలలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ రాము నాయక్ పాల్గొన్నారు. కంది, మొక్కజొన్న పంటలలో సస్య రక్షణ చర్యలు గురించి ఆయన వివరించారు. గ్రామములో సూపర్ చెక్ రికార్డులు వెరిఫై చేశారు. దొడగట్ట గ్రామంలో కూడా కంది, మొక్కజొన్న పంటలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూపర్ చెక్ రికార్డులు పరిశీలించినారు. డిఏఓ మాట్లాడుతూ మోతాదుకు మించి యూరియా ఎరువులు వాడరాదు అన్నారు. రొద్దంలోని తిరుమల ఫర్టిలైజర్ షాప్ లో డిఏఓ ఆకస్మిక తనిఖీ చేసి, ఎరువులను ఎం ఆర్ పి కి మించి, అమ్మరాదని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతు, ఆర్ లోచర్ల ఆర్ ఎస్ కె లో సెనగలు విత్తనాలు అందుబాటులో వున్నాయి అని, కావాల్సిన రైతులు ఆర్ ఎస్ కె లో తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏంఏఓ, రైతు సేవా కేంద్రం అధికారులు పి యోగేష్, ఎంపీఈఓ లు అశోక్, జాఫర్, దొడగట్ట విహెచ్ఏ పి కవితలు పాల్గొన్నారు.

# మారెమ్మ దేవాలయంలో నగదు అపహరణపై గ్రామస్తులు ఫిర్యాదు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరాలవంక తండా గ్రామంలో ఉన్న మారెమ్మ దేవాలయం ఆంజనేయ స్వామి దేవాలయంలో నిన్న జరిగిన గుర్తు తెలియని వ్యక్తులు దోచు కెళ్లారని గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మారెమ్మ దేవాలయంలో ఉన్న హుండీని, ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉన్న హుండీని గుర్తు తెలియని వ్యక్తులు సమీప పంట పొలా లకు తీసుకెళ్లి పగులగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్లారని, సుమారు లక్ష ఇరవై ఐదు వేలు దాకా ఉన్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు పేర్కొన్నారు. దీనిపై పోలీసులు స్పందించి నేరాలు వంకతాండ గ్రామానికి వెళ్లి సంఘటన జరిగిన ప్రాంతా లను పరిశీలించి అనుమానితులను ప్రశ్నించినట్లు గ్రామస్తుల సమాచారం. త్వరలోనే ఈ సంఘటన పాల్పడిన వారిని గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి లో దేవాలయం అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీరాముల నాయక్, వడితే రాజేంద్ర నాయక్, బాబ్జి నాయక్ ఉన్నారు. ఈ సంఘటన పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేసి గ్రామ దేవాలయాలకు సంబంధించిన నగదు మొత్తాలను రికవరీ చేయాలని కోరారు.

# విధులకు ఆటంకం కలిగించాడంటూ యువకుడిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తహశీల్దార్



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు మల్ల మీద పల్లి పంచాయతీ కోటూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు తన విధులకు ఆటంకం కలిగించాడని, సంబంధిత ఘటనపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు తహశీల్దార్ బి.బాబురావు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. తహశీల్దార్ బాబురావు మాట్లాడుతూ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్కు అవసరమగు సమాచారం సిద్ధం చేసుకుంటుండగా ఒక్కసారిగా వచ్చిన యువకుడు రామాంజనేయులు సంతకం పెట్టాలని అడుగగా నేను వీడియో కాన్ఫరెన్స్ కొరకు సిద్ధమవుతున్నానని, ఆధార్ కార్డు కొరకు మరొక గెజిటెడ్ ఆఫీసర్ దగ్గరికి వెళ్లాలని సూచించగా నువ్వే సంతకం పెట్టాలి. నువ్వు గెజిటెడ్ ఆఫీసర్ కాదా అంటూ ఇబ్బందికరంగా మాట్లాడాడని, దీంతో సరైన పత్రాలు లేనిదే సంతకం పెట్టేకి కుదరదని సూచించిన సంతకం పెట్టాలని పదేపదే ఇబ్బందికరంగా మాట్లాడుతూ తన విధులకు ఆటంకం కలిగించాడని, నన్ను బెదిరించాలని వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని, అధికారులను భయపెట్టే విధంగా ప్రవర్తించడం సరికాదని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అధికారుల పాత్ర కీలకమని, ప్రజల యొక్క సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలోనే పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# 350 కుటుంబాలకు ఉచితంగా డస్ట్ బిన్స్ పంపిణీ

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్ర మాన్ని కదిరి రూరల్ పరిధిలోని కే.కుంట్లపల్లి పంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి రామమోహన్ ఆధ్వర్యంలో పటిష్టంగా అమలు చేయడం జరుగుతోంది. మంగళవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో 350 కుటుంబాల వారికి ఉచితంగా రెండు డస్ట్ బిన్ ల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సర్పంచ్ రజనీష్ కుమార్ రెడ్డి, తాసిల్దార్ మురళీ కృష్ణ, ఎంపీడీవో పోలప్ప, మాజీ ఎంపీపీ చక్రవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నే ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగింది. కే.కుంట్లపల్లి పంచాయతీ ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడం తో పాటు గ్రామాన్ని పరిశుభ్రతగా ఉంచడానికి ప్రతి కుటుంబానికి రెండు బుట్టలు అందజేస్తున్నామని, తడి పొడి చెత్తలను వేర్వేరుగా చేసి మీ ఇల్లు వద్దకు వచ్చే అబాసిడర్లకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక పురోగతికి సహకరిస్తాం

## హిందూపురం పార్ల మెంట్ సభ్యులు పార్థసారథి




**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి చేయటం లక్ష్యం, యువతీ యువకులు వారి యొక్క పారిశ్రామిక నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి తెలిపారు. పరిశ్రమలు ఉపాధి కల్పన కార్యక్రమం లో భాగంగా మంగళవారం పెనుకొండ నియోజకవర్గంలోని, అమ్మవారి పల్లి పారిశ్రామికవాడలో పి హెచ్ ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేత వర్చువల్ విధానంలో భూమిపూజ నిర్వహించారు. పరిశ్రమలు, ఉపాధి కల్పన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూపురం పార్ల మెంట్ సభ్యులు బి. కే పార్థసారథి హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న పరిశ్రమలు, రాబోయే పరిశ్రమలు, వాటి పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు రావటం వలన వచ్చే ఉపాధి అవకాశాల గురించి వివరించారు. పి హెచ్ ఎ యూనిట్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ మాన్ శుభ్ కిమ్ మాట్లాడుతూ వారు 1997 సంవత్సరం లో పారిశ్రామిక రంగానికి వచ్చారని, అలాగే వారికి ఇదివరకే వేరే రెండు రాష్ట్రాలలో ఇలాంటి యూనిట్లు ఉన్నాయని, ఇప్పుడు భూమిపూజ చేస్తున్న యూనిట్ మూడవది అని , యూనిట్ స్థాపన లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము చక్కగా సహకారం అందిస్తుందని అలాగే సహకారము కొనసాగించి చిటే త్వరగా ఉత్పత్తి లోకి వెళతామన్నారు. అనంతరం హిందూ పురం పార్లమెంట్ సభ్యులు బి. కే పార్థ సారథి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న స్ఫూర్తిదాయక చర్యలలో భాగంగా, శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ మండలం, ఏపీఐఐసీ అమ్మ వారిపల్లి పారిశ్రామిక పార్కులో ఏర్పాటు కానున్న పీహెచ్ఏ ఇండియా లిమిటెడ్ సంస్థకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో నిర్వహించడం చాలా అభినందనీయం అని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పరిశ్రమలకు భూమి పూజ కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు పండుగలా నిర్వహి స్తూ, వన్ ఫ్యామిలీ వన్ ఆంట్రప్రెనేర్ అనే నినాదంతో, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త రావాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వాతావరణాన్ని మరింత చురుకుగా మార్చి, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు.వారు మాట్లాడుతూ పీహెచ్ఏ సంస్థ అత్యాధునిక సాంకే తికత ఆధారంగా తయారీ యూనిట్గా రూపుదిద్దుకోనుంది. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం స్థానిక యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయని. అదేవిధంగా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామికవృద్ధికి ఈ సంస్థ విశేషంగా తోడ్పడనుం దన్నారు. ఈ కార్యక్రమంలో పెను కొండ ఆర్డీవోపి.ఆనంద్ కుమార్, పెనుకొండ మండల తహసీల్దార్ స్వాతి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ , వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 3.50 లక్షలతో వైద్య సేవ



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 3.50లక్షలతో వైద్యం చేయించుకోటానికి అనుమతి పత్రాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బాధిత కుటుంబానికి రాయదుర్గంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బాధిత కుటుంబానికి అందచేశారు. గుమ్మగట్ట మండలం, గలగల గ్రామానికి చెందిన నాయకుల శివమ్మ కు అత్యవసర చికిత్స అవసరమైంది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ సైన్స్ విభాగం రోగిని పరిశీలించి చికిత్సకు అవసరమైన అంచనా కాపీలను అందించింది. ఆర్థిక సాయం పై ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి ఎమ్మెల్యే సిఫార్సు చేశారు. ప్రభుత్వం నుండి రూ. 3,50,400/ వరకు ఆమోదం తెలిపింది. రోగికి అవసరమైన చికిత్స వెంటనే అందించి, రోగి డిశ్చార్జ్ అయిన తొంభై (90) రోజుల్లో అసలు బిల్లులు, మంజూరు పత్రం సమర్పించవలసిందిగా స్విమ్స్ యజమానాన్ని కోరింది. సదరు మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ విభాగం ద్వారా నేరుగా ఆసుపత్రికి విడుదల చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న, బేలోడు సంజీవ ,సర్పంచ్ నాగరాజు, గలగల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గుంతలో కాలుజారి వ్యక్తి మృతి



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొల్లపల్లి తండా సమీప శివారు ప్రాంతం నందు గ్రీన్ ఫీల్డ్ సిక్స్ లైన్ హైవే కొరకు రోడ్డు నిర్మాణం కోసం రోడ్డు తవ్వుతుండగా గత కొద్ది రోజులుగా కురిసిన వర్షం తో పాటు ఊట నీళ్లు ఆ రోడ్డు నిర్మాణంలో ఉండగా కదిరి రూరల్ లోని ఎర్రదొడ్డి బోడే నాయక్ తండా గ్రామ నివాసి రాము నాయక్ (53) మొక్కజొన్న కలుపు తీసి నిన్నటి రోజున సాయంత్రం 5 గంటలకు కాళ్లు చేతులు శు భ్రపరచుకోవడానికి వెళ్లిన ఆయన కాలుజారి పడి మృతి చెందారు. సమీప తోటలో ఉన్న వ్యక్తి రాము నాయక్ శుభ్రపరచుకోవడానికి వెళ్లిన ఆయన ఇంతవరకు రాలేదు. పక్కనే ఉన్న రైతు వినోద్ గమనించి బట్టలు చెప్పులు, గట్టుమీద ఉన్నాయని తన చిన్నల్లుడు జగదీష్ కు సమాచారం చేరవేయడం తో హుటావిడిగా కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి వెతకడం మొద లెట్టారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన స్థానిక ఎస్సై నరసింహుడు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం 5 గంటల ప్రాంతంలో శవాన్ని బయటకు తీశారు. మృతుని భార్య అమలుబాయి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం కొరకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన చిన్న కుమార్తె ను గొల్లపల్లి తండా లో వివాహం చేశారు. ఇద్దరు ఆడ బిడ్డలు కావడంతో తన చిన్న కుమార్తె స్వగృహం నందు నివాసం జీవనం సాగిస్తుండేవారు.

# ఆదర్శప్రాయుడు మౌలానా ఆజాద్

## డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో , మేజర్ న్యూస్ :** భారత దేశానికి మౌలా నా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన యువతకు ఆదర్శప్రాయుడని డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ హాల్లో మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, భారత జాతీయోద్యమంలో మౌలానా ఆజాద్ కీలక పాత్ర వహించారని, ఆయన మహాత్మా గాంధీ ప్రేరణతో అహింసా మార్గాన్ని అవలంబించి ఖిలాఫత్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి విశేషమని అన్నారు. జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఈడీ జగన్మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిం దని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖ అధికారి కృష్ణప్ప మాట్లాడు తూ స్వతంత్ర భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా ఆజాద్ యుజిసి, ఐఐటీ, ఐఐఎంల స్థాపనలో కీలక పాత్ర పోషిం చారని, 1992లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించిం దని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, వక్ఫ్ బోర్డు అధికారి గౌస్ మొహిద్దీన్, కదిరి మున్సిపల్ చైర్మన్ దిల్షాదున్నీషా, మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, మాణిక్యం బాబా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉర్దూ ఉపాధ్యా యులు, విద్యార్థులు, మైనారిటీ సేవా సంస్థల ప్రతినిధులను సన్మానించారు. అనంతరం అకడమిక్ మానిటరింగ్ అధికారి అబ్దుల్ మాలిక్ , ఎంఈఓ ఖాదర్ వలీ, మహమ్మద్ సమీవుల్లా, హెచ్ఎం ఫర్హానా బేగం, హమీద్ హుస్సేనీ, రుబీనా బేగం లను సన్మానించడం జరిగింది.

# బాబా శతజయంతి వేడుకలను విజయవంతం చేద్దాం..

**జిల్లా ఇన్చార్జి మంత్రి,కమిటీ చైర్మన్ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని,ఉత్సవాలను ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందని మంత్రుల కమిటీ చైర్మన్, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రుల కమిటీ చైర్మన్ అనగాని సత్య ప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు, అజయ్ జెన్ గన్నవరం నుండి ప్రత్యేక విమానంలో శ్రీ సత్య సాయి విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి ప్రత్యేక వాహన శ్రేణిలో శాంతిభవన్ కు చేరుకున్నారు. శాంతిభవన్ లో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పి సతీష్ కుమార్, డిఐజి షిమోషి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శాంతిభవన్ లో సమావేశం అయ్యారు. శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఈనెల 19వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లతో పాటు పట్టణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలతో పాటు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం చేస్తున్న పనులపై దాదాపు గంట సేపు చర్చించారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొనే బహిరంగసభ ఏర్పాట్లను అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సాయిఆరామం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తో కలసి విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టంగా



భావించాలన్నారు. 13 నుండి 17 వరకు ప్రతిరోజు 40 వేల మంది భక్తులు పుట్టపర్తికి రానున్నట్లు ఆయన తెలిపారు. 17 నుండి 23 వరకు రోజుకు లక్ష మంది భక్తులు శతజయంతి ఉత్సవాలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. 19 వ తేదీ హిల్ వ్యూ స్టేడియంలో జరిగే ప్రధాని మోడీ సభలో దాదాపు రెండున్నర గంటలపాటు గడపనున్నారని, జయంతి వేడుకలకు ప్రభుత్వం వైపు నుండి అవసరమైనచోట ఎంతైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించి అవసరమైన నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పుట్టపర్తిలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కొంతమంది నాయకులు శతజయంతి ఉత్సవాలకు ఆటంకం కలిగిస్తూ కోర్టుకు వెళ్లడం జరిగిందని, శత జయంతి ఉత్సవాలను స్వాగతించాల్సింది పోయి కొందరు విమర్శిస్తున్నారని ఇది రాజకీయం చేయవలసిన సందర్భం కాదన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. శత జయంతి ఉత్సవాలు ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాల్సి ఉండగా దీనిని రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు.

# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-జాతీయ విద్యాదినోత్సవంలో ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి, ఆధునిక విద్యావ్యవస్థకు పునాదులు వేసిన దార్శనికుడు, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక జామియా మహమ్మదీయ అరబియా మదరసా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనార్టీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీల విద్య, సంక్షేమం కోసం విశేష కృషి చేసిన ఆదర్శమూర్తి అబ్దుల్ కలాం అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం రూ.5,212 కోట్ల బడ్జెట్ కెటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మంది ఇమాం ల వేతనాల కోసం ఇటీవలే రూ.45 కోట్లు మంజూరు చేశారన్నారు. అలాగే




షాదీఖానాల నిర్మాణంతో పాటు ఇతరత్ర సంక్షేమ చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన నాటి నుండే మైనార్టీలు టీడీపీ వీరాభిమానులుగా ఉన్నారని తెలిపారు. అలాగే రాయదుర్గం పట్టణంలో కూడా మైనార్టీల సంక్షేమం కోసం తాను ప్రత్యేక శ్రద్ద పెట్టానని తెలిపారు. వచ్చే ఏడాదిలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు అలాగే ఉర్దూ స్కూల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కడ్డిపుడి మహబూబ్ భాష, జావీద్, జిలాన్ తో పాటు టీడీపీ నాయకులు బండి చిన్న, పొరాళు పురుషోత్తం, గాజుల వెంకటేశులు మదరసా అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు స్థాపించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

**8000కోట్ల రూపాయలతో 800 విద్యుత్ ఉత్పత్తికి సామర్థ్యం,**
**గాలి మరల పరిశ్రమకు శ్రీకారం**
**బీటీపీ పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇస్తాం**
**ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం**
**- ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని నూతన పరిశ్రమలను స్థాపించి, నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫిడెన్స్ లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. గాలి మరలు, సోలార్ ప్రాజెక్టులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేక, పెట్టుబడిదారులను బెదిరినించిన వైనం వైసీపీకే దక్కుతుందని, నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని గత పాలకులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎనిమిది వేల కోట్ల రూపాయలతో 800 మెగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం చేయడానికి గాలిమరలు పరిశ్రమకు శ్రీకారం చుట్టామన్నారు. ఎకోరాన్ సంస్థ ఆధ్వర్యంలో దేశరాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఓటు పవర్ ఎస్టి ప్రైవేట్ లిమిటెడ్, బ్రెయిన్ ఫ్యూచర్ కంపెనీలను, కంబదూరు శెట్టూరు మండలాలకు పెట్టుబడులతో, ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, చొరువతో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి వస్తున్నారు అని అన్నారు. తిమ్మసముద్రంలో



ఎం ఎస్ ఎం పార్క్ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు నిధులు వచ్చాయని, త్వరలో పలు పరిశ్రమలు కూడా ఏర్పడుతున్నాయన్నారు. శెట్టూరు, కంబదూరు మండలాల్లో ఎంకోరన్ సంస్థ ఆధ్వర్యంలో మూడు కంపెనీలు గాలిమరలు ఏర్పాటుకు ముందుకొచ్చాయన్నారు. 2027 జనవరి నాటికి పరిశ్రమలు ఏర్పాటు చేసి పూర్తి చేస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో త్వరలో బిజెపి ప్రాజెక్టు ప్రాంతానికి కృష్ణా జలాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి, ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించారని, ప్రజల రుణం తీర్చుకోవడమే నా ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ భార్గవ్, మున్సిపాలి ఇన్చార్జి చైర్మన్ పూజారి తిమ్మప్ప, మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, తహసీల్దార్లు బాలకిషన్, భాస్కర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఆసుపత్రిలో అలజడి..


సూర్య
11 Nov 2025 - Page 8
ప్రభుత్వ సర్వజన
ఆసుపత్రిలో ఆకలి కేకలు..


**పర్యవేక్షించని అధికారులు**
**ఒకరిపై ఒకరు తప్పులు మోసుకుంటూ ఘర్షణ**
**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఉన్న మారని అధికారుల తీరు**

**అనంతపురం, మేజర్ న్యూస్** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది ఆకలికేకల కథనం తీవ్రదుమారం రేపింది. బాధ్యులైన వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడం తో ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. బాధ్యతను మరిచి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత డైటీషియన్ సంబంధిత అధికారులపై ఎదురుదాడికి దిగాడు. ఆసుపత్రికి సంబంధం లేని వారు ఇక్కడ భోజనం చేస్తున్నారంటూ తీవ్ర దుమారం రేపింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసిన సూపరిటెండెంట్ ఆర్ఎమ్ఓ అడ్మినిస్ట్రేటర్లు ఒక వంతు అయితే తాను కూడా ఏమి తక్కువ తినలేదని తన విధులు కూడా కేవలం ఉదయం మాత్రమేనట్టు అతను ఎదురుదాడి చేస్తున్నాడు. సూపరింటెండెంట్ నే ఎదిరించి మాట్లాడినట్లుగా తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి కిందిస్థాయి ఉద్యోగులు పై స్థాయి వారి మాట వినడం లేదని ఆసుపత్రి వ్యవహారాలనంత గబ్బు పట్టిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. వందల అధికారులు తమ క్యాబిన్ కె పరిమితం అవ్వడంతో వారి కంటే మేము చాలా మేలని వారితోనే నిక్కచ్చిగా చెప్పినట్లు దుమారం రేగుతోంది. దీంతో ఆసుపత్రి వ్యవహారాలలో ఉన్నతాధికారులు చెబితే తాము వినే పరిస్థితి లేదని కావాలంటే వారికే చూసుకోమని బదులుగా సమాధానం ఇచ్చినట్లుగా అంటున్నారు. ఉన్నతాధికారి అంటే కనీసం లెక్కలేని తనంతో ఇటు వైద్యులు అటు సిబ్బంది నోటికి చెప్పలేని దుర్భరమైన మాటలను వారిపై కిందిస్థాయి సిబ్బంది మాట్లాడుతున్నారు.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

**- 138 వ జయంతి వేడుకలలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలు**

**- ఉత్తమ సేవలందించిన టీచర్లకు సన్మానం, విద్యార్థులకు ప్రశంస పత్రాల పంపిణీ**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలామ్ అజాద్ సేవలు స్ఫూర్తిదాయకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా.జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 138వ జయంతి వేడుకలను, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐక్యత కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశానికి స్వతంత్రం రావడంలో మౌలానా పాత్ర చాలా కీలకం అన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ వారు హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ, ముస్లింల ఐక్యత కోసం పని చేశారన్నారు. ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల చురుగ్గా పాల్గొన్నారన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమన్నారు. విద్యను ఆయన ప్రోత్సహించడం వలనే ఈరోజు దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మౌలానా అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ వారి జాతి వివక్ష విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మహాత్మా గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారతదేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మొదటి విద్యా శాఖ మంత్రిగా ఆయన పని చేశారని, ఆజాద్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులందరూ చదువుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన టీచర్లను ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు. ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రశంసా పాత్రలు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ ఎంఎండి ఇమామ్, ముస్లిం పెద్దలు షకీల్ షఫీ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న అబుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## నేడు వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

**వైసిపి నాయకులు గండోడి మారేష్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వైద్య కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా నేడు (బుధవారం) ఉరవకొండలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త వై విశ్వేశ్వర రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే నిరసన ర్యాలీకి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ వాణిజ్య విభాగపు ఉరవకొండ పట్టణ అధ్యక్షులు గండోడి మారేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నట్లు మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వల్ల పేద విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని వాపోయారు. వైద్య కళాశాలలను పీ పీ పీ విధానంలోకి తీసుకుపోవడాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలతో ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో చేపట్టే నిరసన కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## ధర్మవరం మునిసిపాలిటీ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఇంక్రిమెంట్లు, అరియర్ బిల్లులు, మెడికల్ బిల్లులు పెండింగ్‌పై ఆవేదన

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం మునిసిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న వార్డు సెక్రటరీలు సుమారు గత ఐదు నెలలుగా ఇంక్రిమెంట్లు, జీతాలు అమలు కాలేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగులు సమర్పించిన మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు కూడా సంబంధిత శాఖల్లో అనవసరంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఫలితంగా వైద్య ఖర్చులను స్వయంగా భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు మునిసిపల్ కమిషనర్, పట్టణ పరిపాలన విభాగ అధికారులను సంప్రదించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదని బాధను వ్యక్తం చేశారు. సుమారు గత ఐదు నెలలుగా నిలిచిపోయిన ఇంక్రిమెంట్లను తక్షణమే అమలు చేయాలని ఇతర మునిసిపాలిటీల నుండి బదిలీపై వచ్చిన సిబ్బందికి పెండింగ్ జీతాలు విడుదల చేయాలని తెలిపారు. ఒక సంవత్సరంపై బడిన, సమర్పించిన మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను మరియు ఈ ఎల్ బిల్లులు లీవ్ శాంక్షన్ చేసి వెంటనే ఆమోదించి చెల్లింపులు జరపాలని వారు డిమాండ్ చేశారు. వార్డు సిబ్బంది నిబద్ధతతో ప్రజాసేవలో కొనసాగుతున్న తరుణంలో, వారి న్యాయమైన హక్కులు వాయిదా పడడం విచారకరమని తక్షణ చర్య తీసుకోవాలని, ఆర్థిక సమస్యల నుంచి ఉద్యోగులను ఉపశమనం కల్పించాలని కోరారు.



## రాష్ట్రస్థాయి హాకీ .హ్యాండ్ బాల్ పోటీలకు కుంటివద్ది విద్యార్థులు ఎంపిక



**రామగిరి మేజర్ న్యూస్** అనంతపురంలోని ఆర్డిటి క్రీడా మైదానం నందు స్కూల్ గేమ్స్ పోటీలలో కుంటిమద్ది విద్యార్థులు కూడా పాల్గొనడం జరిగినది ఈ పోటీలలో అండర్ 17 విభాగంలో హాకీ గేమ్ నందు జిల్లా ఎంపిక పోటీలలో సాత్విక్ పదవ తరగతి విద్యార్థి అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది అదేవిధంగా అండర్ 17 హ్యాండ్ బాల్ పోటీలలో పవన్ కుమార్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది ఈ రాష్ట్రస్థాయి పోటీలు తెనాలిలోనూ హాకీ పోటీలు ఈనెల 23వ తేదీ నుంచి పులివెందులలో జరుగుతాయి ఎంపిక అయినటువంటి విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్రా ఓబులేసు నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అనంతపద్మనాభులు స్కూల్ కమిటీ చైర్మన్ జగన్నాథ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించడం జరిగినది

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో గంగావతి



**రామగిరి మేజర్ నూస్:** రామగిరి మండల కేంద్రంలో ఉన్న సచివాలయాన్ని ఎంపీడీవో గంగావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచి సచివాలయంలోని ఉద్యోగులతో కాసేపు ఆమె చర్చించారు. ఎంపీడీవో గంగావతి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, సమయపాలన పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమంకు సంబంధించి వైయస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే బుధవారం హిందూపురం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం వద్ద నుండి రహమత్పూర్ సర్కిల్, రైల్వే రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టౌన్, మండల ప్రెసిడెంట్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు వైసీపీ ఇన్చార్జ్ లు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటీసీలు, మండల కమిటీ సభ్యులు, వివిధ శాఖల మాజీ చైర్మన్ లు, మాజీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సచివాలయ కన్వీనర్లు, మాజీ గృహ సారథులు, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్‌ని సన్మానించిన బిజెపి నాయకులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన గోరంట్ల మోహన్ సురేష్ గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అయనకు పూలమాలలు వేసి అనంతరం శాలువాతో సన్మానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మేదర శ్రీనివాసులు, పూల గంగాధర్, లక్ష్మీదేవి, ముంతాజ్, పార్వతి, బాయ్ అశోక్, అశ్వర్థ, భజన్ త్రి శంకర్, కాచర్ల హరీష్, లక్ష్మీనరసు, కాటేపల్లి నరేష్, కుర్ర ఆంజనేయులు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## జేఎన్టీయూఏలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

### అవార్డులు పొందిన అధ్యాపకులను ఘనంగా సన్మానించిన వీసీ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఆద్వర్యంలో మంగళవారం ఆర్య భట్టా ఆడిటోరియం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ (మొదటి విద్యా శాఖా మంత్రి) చిత్ర పటానికి ఉపకులపతి హెచ్. సుదర్శన రావు, ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం యూనివర్సిటీ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని కన్స్టిట్యూంట్, ఆటనమస్, ప్రవేటు కళాశాలల టీచర్లకు, ప్రిన్సిపాళ్ళకు, యూనివర్సిటీ ఉమెన్ కో ఆర్డినేటర్స్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్, వాలంటీర్స్, పేటెంట్స్, యూనివర్సిటీ టీచర్స్ అవార్డులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులను భాద్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమ సమాజ నిర్మాణానికి అధ్యాపకులు మూల స్తంభాలని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు వారు సాధించిన అవార్డులు, పేటెంట్స్ ను వర్సిటి కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ దగ్గరున్న సమాచారాన్ని వర్సిటి అందించాలన్నారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య సి. ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర కచ్చితంగా ఉంటుందని, తల్లి దండ్రుల తరువాత ఉపాధ్యాయుడు కూడా వ్యక్తీ జీవితాన్ని ప్రభావితం చేస్తాడని తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ సమాచారం ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్, నాక్ కు ఉపయోగపడుతుందని తెలిపారు. దీని వలన మెరుగైన గ్రేడింగ్ సాధించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల హెచ్ ఓ డి లు, సీనియర్ ఆచార్యులు, అధ్యాపకులు, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ టీచర్స్ అవార్డ్స్ కార్యక్రమం డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ అద్వర్యంలో నిర్వహించారు.





## నిదనవాడలో ఇరువర్గాల ఘర్షణ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నిదనవాడ గ్రామంలో ఓక గృహం, ఇంటి స్థలం రస్తా కోసం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని ఎస్ .భాస్కర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, పెద్దిరెడ్డిలకు గాయలవ్వగా వారిని అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు తెలియజేశారు. జయరామిడ్డి, సత్యనారాయణ రెడ్డి మరో 5 మంది కలిసి ఘర్షణ పడినట్లు తెలియజేశారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ కౌలుట్లయ్య,ఎస్ఐ విజయ్ కుమార్ లు తెలియజేశారు.

## పొడి చెత్త, తడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కాలనీవాసులు పోగుచేసిన తడి చెత్త, పొడి చెత్తను పంచాయతీ సిబ్బందికి అందించి సహకరించాలని ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఇందిరా నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా పొడి చెత్త, తడి చెత్త సేకరణపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిని సందర్శించి తడి చెత్తను ప్రతిరోజు క్రమం తప్పకుండా సిబ్బందికి అందజేయాలని సూచించారు. పొడి చెత్త మూడు నాలుగు రోజుల పాటు నిల్వ ఉన్న ఎలాంటి ఇబ్బంది ఉండదని గుర్తు చేశారు. చెత్త సేకరణ పై అవగాహన కల్పించేందుకు తొమ్మిది మంది సీఆర్పీలను ఎంపిక చేసినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని నందిని



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనే అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని వై నందిని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 1వ తేదీ అనంతపురం ఆర్ డి టి జూడో హాల్లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో బాలికల అండర్ 17(57కేజీ) విభాగంలో జూడో పోటీల్లో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని, 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో కాకినాడలో జరిగిన జూడో పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నదని ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కోటప్ప, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థిని వై నందిని అభినందించారు.



## పప్పుశనగ పంటలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

### లత్తవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతలు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందించే డ్రిప్పు పరికరాలను వినియోగించుకోవాలని చెప్పారు. అనంతరం రైతులు సాగుచేసిన పప్పుశనగ పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంట 20 రోజుల కాలవ్యవధిలో ఉందని, పంట ఆరోగ్యకరంగా ఉన్నట్లు తెలిపారు. భూమిలో తేమశాతం ఎక్కువైతే వేరు కుళ్ళ తెగులు, ఎండు తెగులు సోకే ప్రమాదం ఉందని, దీని నివారణకు ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పప్పుశనగ పంటలో తేమశాతం ఎక్కువగా ఉన్నందున అంతర సేద్యం చేస్తే మేలన్నారు. శనగ పచ్చ పురుగు, రబ్బరు పురుగు సోకే అవకాశం ఉన్నందున దీని నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ అనే మందును ఎకరాకు 50 గ్రా 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు యోగానంద్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనందరాజుకు సన్మానం

### కేకు కట్ చేసి సంబరాలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ గా నూతనంగా నియామకమైన యు ఆనంద్ రాజును టిడిపి నాయకులు శ్రేణులు ఘనంగా సన్మానించారు. మంగళవారం కనేకల్ క్రాసింగ్ లోని ఆయన నివాసం వద్ద చేరుకున్న టిడిపి నాయకులు కేక్ కట్ చేసి నూతన ఉప్పర సంఘం డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ఆనంద రాజు దంపతులను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం పార్టీకి ఆనంద రాజు చేసిన సేవలను గుర్తించి డైరెక్టర్ నియమించడం హర్షనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా నూతన ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనందరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు లోకేష్ రాయదుర్గం శాసనసభ్యులు విప్ కాలువ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పిన రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులకు రుణపడి ఉన్నానన్నారు. ఉప్పర కార్పొరేషన్ ద్వారా సేవ చేసేందుకు అవకాశం వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కలెకుర్తి లాలేప్ప ఆంధ్ర బ్యాంకు సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్త చెరువు సంఘం అధ్యక్షులు బీటీ రమేష్, మాజీ ఎంపీపీ మాబు సాబ్, ఫక్రుద్దీన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా హరి, వన్నూరు స్వామి, టిడిపి కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## మాల్యం గ్రామంలో వైసీపీ రచ్చబండ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని మాల్యము గ్రామంలో రచ్చబండ మరియు కోటి సంతకాలు కార్యక్రమం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ఆపాలని ప్రజల ఉద్దేశం తెలుసుకొని సంతకాల సేకరణ చేసి ఆదిష్టానికి పంపుతున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటీలు బ్రహ్మానందరెడ్డి వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కన్నారి ఉషారాణి అనుబంధ సంఘం విభాగ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రైతుల సమస్య పరిష్కారమే గ్రామ సభల ఉద్దేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రీ సర్వే అయిన ఎర్రగుడి, గుండ్లపల్లి, కోనంపల్లి గ్రామాలలో మంగళవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, సర్పంచులు వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొని నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో ఎక్స్ టెంట్ వేరియేషన్, జాయింట్ ఎల్ పి ఎం ఎస్ రైతులకు వీటి పైన ఏమైనా సమస్యలు ఉంటే రైతుల నుంచి అర్జీలను తీసుకోవడం జరిగింది అని, ఈ అర్జీలపై చర్యలు తీసుకొని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే బుధవారం గంగవరం గ్రామంలోని రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని, సమస్యలున్న రైతులు అధికారులకు సమస్యలు తెలిపి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రమేష్, ఎర్రి స్వామి, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ నాయకుల చిత్రపటాల దాతకు సన్మానం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దేశ నాయకుల చిత్రపటాల కోసం అదే గ్రామానికి చెందిన గ్రామ పెద్ద యోగానంద పదివేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్పకు అందించారు. ఆ డబ్బుతో విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమయ్యే దేశ నాయకుల చిత్రపటాలను కొనుగోలు చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పదివేల రూపాయలు వితరణ చేసిన యోగానందకు పాఠశాల బోధన సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, పరమేశ్వర్లు, జయశ్రీ, శివప్రసాద్, అనసూయమ్మ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట

### దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టను గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు నిర్వహించారు. మండల పరిధిలోని ఒంటా రెడ్డి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవి మాత విగ్రహ ప్రతిష్టను గ్రామ ప్రజలు పురోహితుల మధ్య నిర్వహించడం, గ్రామానికి శుభసూచకమని, ఉదయం నుండి దేవి మాతకు ప్రత్యేక పూజలు, హెూమం, తదితర భక్తి కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. దేవి మాత ప్రతిష్టకు పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నాడం విశేషం అని అన్నారు. అనంతరం దేవి మాత ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం, భజన తదితర కార్యక్రమంలో నిర్వహించారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ ఆజాద్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. మంగళవారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ గౌరవ సభ్యులు మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, మీనుగ రవి మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యత కోసం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. భారతదేశ స్వాతంత్ర సాధనలో మౌలానా పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. మైనార్టీ నాయకులు రహంతుల్లా, జమీల్, డి. వన్నూర్ సాబ్, లెనిన్ బాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాం అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేసినట్లు తెలిపారు. పంచాయతీ



కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో ఆజాద్ చురుగ్గా పాల్గొన్నట్లు కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమని, విద్యను ఆయన ప్రోత్సహించడం వలన ప్రస్తుతం దేశంలో విద్యా వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జిలాన్, ముష్టూర్ భాష, పంచాయతీ సిబ్బంది అబ్దుల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలపై రైతులకు అవగాహన కల్పించిన సర్వేయర్ శ్రీనివాసులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం గూళ్యం గ్రామంలో రీ సర్వేలపై వ్యవసాయదారుల కు సర్వేర్ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్వేర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రీ సర్వే చేపట్టిన గూళ్యం గ్రామ ప్రజలు, వ్యవసాయదారులు భూములు జాయింట్ ఖాతాలు విభాగాల పరిష్కారం భూములకు హక్కుల పరిష్కారం అవకతవకల రీత్యా మార్పులు చేర్పులు తదితర అంశాలపై రైతులకు సర్వేర్ శ్రీనివాసులు అవగాహన కల్పించారన్నారు.

## ఎర్రి స్వామిని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు ఎర్రి స్వామి అనారోగ్యంతో అనంతపూర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య ఎర్రి స్వామిని పరమర్శించారు. ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, మీకు పార్టీ తరపున నేను అండగా ఉంటారని ఎ రస్వామి కుటుంబ సభ్యులతో తలారి రంగయ్య అన్నారు. అనంతరం ఎర్రి స్వామి ఆరోగ్యంపై డాక్టర్లు అడిగి అరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మాజీ ఎంపీ తలారి రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రంపల్లి కృష్ణమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ మండల కన్వీనర్ గోళ్ళ సూరి, దొడగట్ట మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చర్చి ఆవిర్భావ దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని లత్తవరం గ్రామంలో చర్చి ఆవిర్భావ దినోత్సవాన్ని పాస్టర్లు ప్రసాద్, విజయ కుమారి, బీసీ దేవానందం, డి లాజరస్, ప్రమీలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చర్చి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గ్రామ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులు ఆయనను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెకరయ్య, ఎలిశమ్మ, ఏసన్న, డేవిడ్, రవి, రాజు, లక్కవరం సీఎస్ఐ సెకరెటరీ ఈ. చంద్రశేఖర్, సందీప్, బాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులు వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేకుంటే చర్యలు తప్పవు

### ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చిన్నారులు వయసుకు తగ్గ బరువు, ఎత్తు కలిగి ఉండేలా వారి తల్లిదండ్రులలో అవగాహన పెంచాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం ఉరవకొండ ప్రాజెక్ట్ పరిధిలోని సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పిఎంఎం వివై పథకంలో భాగంగా తొలి, మలి కాన్పు లబ్ధిదారులను ఏ విధంగా నమోదు చేయాలో అవగాహన కల్పించారు. ఆధార్, రేషన్, ఎంసిపి కార్డ్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ కు అనుసంధానం కలిగి ఉండేలా చూడాలన్నారు. చిన్నారుల ఎత్తు, బరువు విషయంలో ఎలాంటి తేడాలు ఉండకూడదని గుర్తు చేశారు. పౌష్టికాహారం సక్రమంగా తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. పోషణ ట్రాకర్ లో బాల సంజనయాప్‌లో లబ్ధిదారులు ఒకే విధంగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపి ఓ ఎల్లమ్మ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారతరత్న డాక్టర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మిశంకర్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొదటివిద్యాశాఖ మంత్రిగా, భారతస్వాతంత్ర్య సమరముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవిగా ఆయన దేశానికి అందిచిన సేవలను కొనియడారు. ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, భాషలయందు ప్రవీణుడు, భారతదేశ విభజనను వ్యతిరేకించిన ధైర్యశాలి, విద్యామంత్రిగా ఆయన చేసిన సంస్కరణలను ఐఐటి స్థాపించడం, యుజిసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఖిలాఫత్ ఉద్యమము సహాయ నిరాకరణోద్యమము. ఉప్పు సత్యాగ్రహము, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పదిసంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన త్యాగమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శులు యల్లక్క, షబానా బేగం, ఉపాధి హామి హామి సిబ్బంది మరియు స్వచ్ఛాభారత్ మండల కోఆర్డినేటర్ నాగేంద్ర పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతోనే ఆరోగ్యం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ సేవ పథకంలో భాగంగా నగరంలోని ఎస్వి డిగ్రీ, పిజి కళాశాల వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ – 2 జాతీయ ప్రత్యేక శిబిరాన్ని బి యలేరు గ్రామ సర్పంచ్ ఏ .రేణుకమ్మా ఆధ్వర్యంలో మంగళవారం రెండవ రోజు ఆహారం, కుటుంబ సంక్షేమ పోషణ అనే అంశంపై గ్రామ ప్రజలకు వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం పిఓలు మాట్లాడుతూ మనం తినే ఆహారం పై ఆరోగ్యం ఆధారపడి ఉంటుందనీ మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, ప్రోటిన్, ఫైబర్, సూక్ష్మపోషకాలు.అన్ని ఉండేలా చూసుకోవాలని ఇవి వివిధ రకాల ఇన్ఫెక్షన్లు, రోగాలను తరిమికొట్టేందుకు.. రోగ నిరోధక వ్యవస్థ ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్లపై ఆధారపడి ఉంటుందని ఇవి శరీరానికి పుష్కలంగా అందితేనే రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని వివరించారు. మంచినీటి అవసరం గురించి అవగాహన కల్పిస్తూ వాటివల్ల వచ్చే వ్యాధులు విపులంగా గ్రామప్రజలకు వివరించారు. యస్సి కాలనీ లో వీధులను ఆర్ డి టి పాఠశాల ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా.జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వారి 138వ జన్మదిన వేడుకలను, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో మౌలానా ఆజాద్ జయంతి వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్..** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ గొప్ప రచయిత, బహుభాషా కోవిదుడు, విద్యావేత్త, స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ మంత్రివర్గంలో చేరి, విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేశారని, నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడంలో కూడా కలాం ప్రముఖ పాత్ర వహించారని, ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలైన ఐఐటి, యుజిసి వంటి సంస్థల స్థాపనలో కీలక పాత్ర వహించారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, అకాడమిక్ కోఆర్డినేటర్ విష్ణు ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నాగభూషణ, శ్రీనివాసులు, సూగప్ప, నాగార్జున, బాలాజి నాయక్ అధ్యాపకులు వెంకటస్వామి, శేఖర్, మాధవి అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఢిల్లీ ఫణిరాజ్, చిదానంద, సామిరా, మైత్రి, అజయ్, చంద్ర, తెజేశ్విని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ సేవలను ప్రశంసించిన జిల్లా ఎస్పీ జగదీష్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం రూరల్ సర్కిల్ పరిధిలో కేసులో పురోగతి, చాకచక్య నిర్ణయాలతో రాయదుర్గం రూరల్ పరిధిలో కేసులు పురోగతి, ఎప్పటికప్పుడు నేర నియంత్రణ పట్ల అప్రమత్తతతో రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణకు జిల్లా ఎస్పీ జగదీష్ ప్రశంస పత్రం అందించారు... ఈ సందర్భంగా వెంకటరమణ చేసిన సేవలను ఆయన మెచ్చుకున్నారు... కొన్ని కేసులు విషయంలో కీలకపాత్ర వహించి బాధితులకు సత్వర న్యాయం చేయడంలో రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ కు ఎస్పీ జగదీష్ ప్రశంస పత్రం మంగళవారం అందించారు... ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు పాల్గొన్నారు..

## జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 65వ సర్వసభ్య సమావేశం

**అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ కు, చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 65 వ సర్వసభ్య సమావేశము మంగళవారం అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని కల్వరి గ్రేస్ చర్చ్ లో జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. పాస్టర్. విజయ్ సింహ ఆరాధన జరిగించారు. ముఖ్య ప్రసంగికులుగా హొసన్న మందిరం పాస్టర్ డేనియల్ హాజరై ప్రసంగించారు.దేవుని బలిపీఠమును కట్టెను, తన సేవకున్ని విడిచిపెట్టు వాడు కాదు, పోషించినవాడు, నేను నీ సేవకుడినై ఉన్నాను కనుక నీ కార్యములను కనపరుచుము , దేవుడు సేవకుల పక్షమున కార్యము చేయువాడు అని బోధించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్. విజయ్ సింహ , పాస్టర్. చార్లెస్ నాయక్ పాల్గొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్. రెవ. బందెల రాజు, ఏ వో బైబిల్ మిషన్, గౌరవ సలహాదారులు పాస్టర్. శాంసన్ నాయక్, పాస్టర్. గిద్యోను , పాస్టర్. చల్లా కిషోర్ చౌదరి ,రెవ. జీవ ప్రకాష్, సరళా చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ శామ్యూల్ పోలేపల్లి, కంటి వైద్యము నిమిత్తము రూ.3000, ఉరవకొండ కరగ ముక్కల గ్రామం పాస్టర్ పేతురు చర్చి నిర్మాణం కొరకు రూ.30,000 అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిధులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. పాస్టర్. పీ మార్కు ప్రార్థన, డాక్టర్. రెవ. బందెల రాజు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమం ముగించారు.

## ఆకుతోటపల్లిలో ఎస్కేయూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల శ్రమదానం

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ %–%1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం రెండవ రోజు " స్వచ్ఛ గ్రామం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. సత్య సౌమ్య ఆధ్వర్యంలో బీ. ఫార్మసీ ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం కెనరా బ్యాంకు సిబ్బంది జన్ సురక్షా క్యాంపెయిన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎమ్ జెడివై, పిఎమ్ ఎస్ బి వై, పిఎమ్ జె జె బి వై, ఏ పి వై, ఎస్ ఎస్ వై గురించి వివరించారు.పిఎమ్ ఎస్ బి వై (ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన) పిఎమ్ జె డి వై (ప్రధానమంత్రి జన్ ధన్ యోజన). ఆకుతోటపల్లి గ్రామంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా గ్రామస్థులకు అంటువ్యాధుల పై అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





## ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**సీసీ రోడ్డుకు భూమిపూజలో ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని 30 మరియు 31వ వార్డుల్లోని బాలగంగాధర్ తిలక్ పాఠశాల సమీపంలోను మరియు బైలాంజినేయ స్వామి దేవాలయం వద్ద 15వ ఆర్థిక సంఘం, బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులతో నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి, ప్రతి వీధికి అభివృద్ధి చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం రోడ్లు, డ్రైనేజీల వంటి పనులను దశలవారిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. రాయదుర్గం సమగ్రాభివృద్ధికి తనవంతుగా పాటుపడుతున్నట్లు ఆయన అన్నారు. గుత్తేదారులు నాణ్యతగా మరియు త్వరితగగతిన పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ పొరాళు సురేష్, నాయకులు ఎల్లప్ప, బళేశంకర్, మాజీ కౌన్సిలర్ బళే నాగమణి ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న దాడులను కూటమి ప్రభుత్వం అరికట్టాలి

**- అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా దళిత ,గిరిజనులపై జరుగుతున్న దాడులను కూటమి ప్రభుత్వం అరికట్టాలని జిల్లా దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోనీ జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంఎదుట దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో ఎస్సీ రైతులు తమ పొలంలో నాటుకున్న సరవి చెట్లను పక్క పొలంలో ఉన్న రెడ్లు.. ఎస్సీల పొలంలో గొర్రెల మేపినందుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఎస్సీ మాదిగలపై దాడి చేయడం దారుణం అన్నారు. ఈ దాడిలో ఎస్సీలకు తలలు పగలడం తీవ్ర రక్త గాయాలు అయితే... అగ్రవర్ణాల వారు ఎస్సీల పని కౌంటర్ కేసు నమోదు చేయడం .ఎంతవరకు సమంజసం అన్నారు. దాడులను అరికట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను.. ఒంగోలు జిల్లా నాయకులు ప్రకటిస్తే చలో బండ్లమూడి గ్రామానికి అనంతపు రం జిల్లా నుంచి వెళ్లడానికి సిద్ధమని హెచ్చరించారు. దళితులను తీవ్రంగా గాయపరిచిన పై 307 సెక్షన్ హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నెరిమెట్ల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప, ప్రజాస్వామిక లౌకిక రాజ్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మండల రమేష్, అప్ప కమిటీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగి రాజు , ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర కార్యదర్శి రామాంజనే, ఏరికల యువ సైన్యం నాయకులు పోల వీర, నాయకులు రవి,మూడ కేశవ నాయక్, గిరిజన నాయకులు నల్లప్ప, బండారు కుల్లాయప్ప, ప్రసాద్, రామచంద్ర, తిమ్మరాజు, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు మౌలానా ఆజాద్

## ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా సంఘం



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 11:** భావితరాలకు మౌలానా ఆజాద్ ఆదర్శప్రాయుడని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రజలు తెలిపారు. మంగళవారం ఉదయం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా స్థానిక టవర్ క్లాక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతినిధులు షేక్ షా వలి ఫారుక్,మహబూబ్ బాషా ,జిలాన్, జాకీర్, ఇమ్రాన్ ,అన్వర్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశ తొలివిద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. దేశానికి ఆయన చేసిన అమూల్యమైన కృషికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు మరణాంతరం 1992లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని గుర్తు చేశారు. ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవం గాను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో మైనార్టీల సంక్షేమ దినోత్సవం గాను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆజాద్ రూపొందించి అమలు చేసిన విద్యావ్యవస్థ మార్గదర్శక సూత్రాలను పూర్తిస్థాయిలో అమలు చేసుకోవాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఆధారపడి ఉందన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు నలుగురు అరెస్ట్...

## 15 లక్షల విలువగల 20 బైకులు స్వాధీనం...



**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణంలోని ఇటీవల ప్రధాన కూడలి వద్ద ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్నారని పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని గుడ్డం రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద ద్విచక్ర వాహనాల తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి నుండి రాబడిన సమాచారం మేరకు వెంటనే ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి నలుగురు బైక్ దొంగలను అరెస్టు చేసి దొంగలించిన 20 ద్విచక్ర వాహనాలను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని హిందూపురం డిఎస్పి మహేష్ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయిలు గా నలుగురు మైనర్ నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ నరసింహరాజు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నాగులగుడ్డం తాండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఎంఈఓ నరసింహరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ సిబ్బందికి తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చడమే అన్నదాన కార్యక్రమ లక్ష్యం



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 108 వ వారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,మూల వెంకటసుబ్బయ్య,వెన్నపూస నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి లేదు...

# ఉపాధి అవకాశాలు లేవు

**- రాష్ట్ర ప్రజలను అడుగడుగునా మోసం చేసిన కూటమి ప్రభుత్వం**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సంపద సృష్టిస్తామని... పరిశ్రమలు తీసుకొచ్చి.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని.. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోనీ కూటమి ప్రభుత్వం.. 18 నెలల కాలంలో .. ప్రజలను అడుగడుగున మోసం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాది డబుల్ ఇంజన్ సర్కారు అంటూ గొప్పలు చెప్పుకుంటుందని..అయితే కేంద్రం నుంచి రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ సాధించలేదని ప్రశ్నించారు. ఒక్కో జిల్లాకు ఏటా రూ. 50 కోట్లు ఇస్తామని కేంద్రం ప్రకటించినా అమలు చేయలేదన్నారు.పోలవరం, అమరావతి పేరుతో వేల కోట్ల అప్పులు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని ఈశ్వరయ్య ఆరోపించారు. ఇప్పటికే రూ. 74 వేల కోట్ల లోటు ఉన్నప్పటికీ కొత్త అప్పుల కోసం దూసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అమరావతి పేరుతో భూదోపిడీకి తెరతీశారని తీవ్రంగా మండిపడ్డారు.రైతుల భూములు దోచి కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం ప్రభుత్వ దుష్టపథకమని ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. 35 కిలోల బియ్యం తీసుకునే పేద కుటుంబాలు కడు పేదరికంలో ఉన్నా ప్రభుత్వం వారిని బయటపడేయడంలో విఫలమైందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోగా సాధ్యం కాని పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులు తెరమీదకి తెచ్చి ప్రజలను మభ్యపరుస్తున్నారని అన్నారు. నాలుగు కిలోమీటర్ల టన్నెల్ తవ్వడానికి 4 ఏళు పడితే, బనకచర్లలో 27 కిలోమీటర్ల టన్నెల్ తవ్వడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని ప్రాజెక్టుకు రూ. 81 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పే చంద్రబాబుకు గాలేరు%-%నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, గుండ్రేవుల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు గుర్తుకురావడం లేదని ఎద్దేవా చేశారు. హంద్రీనీవా పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని డిమాండు చేశారు.మెడికల్ కాలేజీలను



ప్రైవేటు పరం చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం పూనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు నడపడం సాధ్యం కాకపోతే అధికారులు పదవులకు రాజీనామా చేయాలని ఈశ్వరయ్య డిమాండు చేశారు.పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనలో ఎర్రచందనం స్మగ్లర్లను అణచివేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎర్రచందనం దొంగలను జనసేనలో చేర్చుకుంటూ అణచివేత మాటలు మాట్లాడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.రాయలసీమ రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆరోపించారు. తడిసిన ధాన్యం కొంటామని చెప్పి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. పప్పుసెనగ, కందులు, వరి వంటి పంటల కొరకు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గిట్టుబాటు ధరగా మొక్కజొన్నకు రూ.2,400 ప్రకటించినప్పటికీ దళారీలు రూ.1,700కే కొనుగోలు చేస్తున్నారని, రైతులు క్వింటాకు సగటున రూ.7 వందలు నష్టపోతున్నారని తెలిపారు. రాయలసీమ పంట ఉత్పత్తులకు మార్కెట్ అందుబాటులో పెట్టేందుకు అనంతపురంలో కార్గో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ప్రకటన కే పరిమితంగా మిగిలిందని మండిపడ్డారు. హంద్రీనీవా ద్వారా నిర్వచించబడిన 40 టీఎంసీ ల నీటిని ఉపయోగించాలనుకుంటే కాలువలు కాపాడకపోవడం వల్ల సమయానికి నీరు అందకపోవడం సమస్యగా ఉందని అన్నారు. ఇండియా ప్రభుత్వం ఓట్ల చోరీపై ఈ నెల 16న విజయవాడలో రౌండ్-టేబుల్ సమావేశం నిర్వహించి అందరి సలహాలు తీసుకుని ముందుకెళ్ళడం జరుగుతుందనీ తెలిపారు.దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులతో సంబంధించి ఈనెల 18న నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జాఫర్, జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె. రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, పి.రామకృష్ణ, జి.గోపాల్, ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బీ. రమణ పాల్గొన్నారు.

# శనగ పంట పరిశీలన

**- ఎండు తెగులు నివారణకు ముందస్తు చర్యలు**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని తేరన్నపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారులు శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలో వర్షపు నీరు నిలిచిన చోట మొక్కలు వడలిపోవడం జరుగుతుందని రైతులకు సూచించారు.ఎండు తెగులు నివారణకు కార్బ%శీ%డిజెమ్ 50%డబ్ల్యూ. పి ఏ 1 గా.లేదా సాఫ్ (కార్బ%శీ%డిజెమ్ ం మా%శీ% కోజేబ్) 1 గ్రా లీటరు నీటికి కలిపి మొక్క మొదలు తడపాలి. అలాగే పచ్చ రబ్బరు పురుగు నివారణకు ముందస్తు చర్యగా పంట వేసిన 15 రోజులకు ఒక లీటరు వేపగి0జల కషాయం 5% లేదా వేప నూనెను ఒక ఎకరాకు పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువైతే ఎకరాకు ఇండాక్సాకార్స్ 14.5 ఎస్.సి 200 మి.లీ. లేదా క్లోరాంట్రానిప్రోల్ 18.5% ఎస్.సి 40 మి.లీ లేదా పూలెండమైడ్ 480 ఎస్.సి 40 మి.మీ. పిచికారి చేయాలి అని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ.డీ.ఏ రవి, వ్యవసాయ అధికారి తాడిపత్రి ఆంజనేయులు, డా. ఆర్.నరసింహులు శాస్త్రవేతలు, డా.కె. లక్ష్మణ్, శాస్త్రవేత, యం.జాహ్నవి శాస్త్రవేత కీటక విభాగం పాల్గొన్నారు.

## రీ సర్వే సమస్యల

# పరిష్కారం కొరకు గ్రామసభలు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండలంలో ఇదివరలో రీ సర్వే జరిగిన 11 గ్రామాలలో రీ సర్వే నందు జరిగిన తప్పులను సవరించుట కొరకు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ ఉషారాణి పేర్కొన్నారు. ఎల్ పి ఎం నందు వ్యత్యాసాలు, సవరణలు, జాయింట్ ఎల్పిఎం విభజన మరియు ఎల్పీఎం నెంబర్ లయందు సవరణల కొరకు ఈ గ్రామ సభలలో అర్జీ ఇచ్చినచో పరిష్కారం చూపుతామని తహసిల్దార్ ఉషారాణి తెలిపారు. ఇందులో భాగంగా కోనాపురం. నాగులాపురం మరియు మేడిమాకలపల్లి గ్రామాలలో గ్రామ సభలో నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ జయమ్మ. మండల సర్వేయర్ ప్రసాద్. గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తున్న భావన స్కూల్ యాజమాన్యం

**చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు ఎస్ఎఫ్ఐ వినతి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నిబంధనలను అతిక్రమించి ఒక స్కూల్కు పర్మిషన్ తీసుకుని, రెండు స్కూల్స్ నడుపుతున్న భావన ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ మహమ్మద్ ఇర్షాద్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ ఆదివారం రోజు కూడా తరగతులు నిర్వహిస్తుండడం, ఒక పాఠశాలకు అనుమతి తీసుకుని, రెండు పాఠశాలలు నడపడం, అందులోను రేకుల షెడ్డులో తరగతులు నిర్వహించడాన్ని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాల బస్సులలో కూడా 60 నుండి 70 మంది పిల్లలను తరలిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల నుండి మరొక్క పాఠశాలకు విద్యార్థులను షిఫ్టింగ్ చేయడంతోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,



ఇలా చేయడానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనుమతులు ఇచ్చారా? అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలపై నిబద్ధతతో పోరాటాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై అనుచిత వ్యాఖ్యలతో పాటు దాడులు చేయడానికి ఉపాధ్యాయులను ఉసిగొల్పుతున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లాలోని డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని, అలాగే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ వలి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత, భక్తిభావం, శాంతి, ప్రేమ చాటేలా ఉత్సవాలను నిర్వహించాలి



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు భక్తి భావం చాటేలా నిర్వహించాలని మంత్రుల బృంద సభ్యులు రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖమాత్యులు సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం సాయి ఆరామంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అధికారులు, శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన సన్నాహాలు, భద్రతా ఏర్పాట్లు, వసతి, రవాణా, వైద్య సేవలు మరియు ప్రజా సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రుల బృంద చైర్మన్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయడమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావం, శాంతి, ప్రేమలను చాటేలా ఉత్సవాలను నిర్వహించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారని, ఆ మేరకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనే దృష్ట్యా అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తి పట్టణంలో శుభ్రత, ట్రాఫిక్ నిర్వహణ మరియు నీటి, విద్యుత్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ట్రస్టు సభ్యులు సూచించిన సలహాలు, సూచనలు కూడా దృష్టిలో ఉంచుకొని సమన్వయంగా కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు.సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే లోటుపాట్లను సరిదిద్దుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి ఏ రోజు ఎంత మంది భక్తులు వస్తారు, వారికి ఏర్పాటు చేసిన వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు చేయాలని, చిత్రావతి ట్యాంక్ బండ్ పై జంగిల్ క్లియరెన్స్ చేసి అభివృద్ధి చేయాలన్నారు.
సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రధానమంత్రి పర్యటనకు తగిన విధంగా ప్రతి అంశం పకడ్బందీగా అమలవ్వాలి అని సూచించారు. ఆరోగ్య శాఖ ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. జిల్లా వైద్యాధికారులు, సూపరింటెండెంట్‌లు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి వేడుకలకు విచ్చేసే భక్తులు, ప్రముఖులు, వృద్ధులు, మహిళలు, పిల్లలకు తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. పుట్టపర్తిలోని ప్రధాన రహదారులు, వసతి కేంద్రాలు, ముఖ్యమైన పరిసర ప్రాంతాల్లో 24 గంటల అంబులెన్స్ సేవలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు, మరియు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, సమీప ఆసుపత్రులు, ముఖ్యంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ఆసుపత్రి, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిరంతర విధుల్లో ఉండాలని, భద్రతా కారణాల దృష్ట్యా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రతి విభాగంలో ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది నిరంతర పహరాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి విచ్చేసే సందర్భంలో ఎటువంటి వైద్య అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణ స్పందన ఇవ్వగల మొబైల్ మెడికల్ యూనిట్లు సిద్ధంగా ఉంచాలన్నారు భక్తుల సంఖ్య అధికంగా ఉండే కారణంగా పర్యావరణ పరిశుభ్రత, తాగునీరు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు పకడ్బందీ చర్యలు చేపట్టి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పండుగ వాతావరణంలో జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వేడుకల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు.నవంబర్ 17 నుంచి 23 వరకు వివిధ ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా ఆధ్యాత్మిక వైభవానికి తగిన రీతిలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు మరియు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. పుట్టపర్తికి నలుదిక్కుల రోడ్ల మరమ్మత్తులు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి భక్తాదులు వేలాదిగా వస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలన్నారు.
సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సత్య సాయిబాబా జన్మ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జయంతి వేడుకల నిర్వహణపై ఇదివరకే సమీక్షించడం జరిగిందని ఈ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని దీనికై జిల్లా యంత్రాంగం శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులతో సమన్వయం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శ్రీ సత్య సాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం వచ్చే భక్తాదులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, వాహనాలకు పార్కింగ్ తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు. అంతకుముందుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శతజయంతి ఉత్సవాలకు సంబంధించి పుట్టపర్తిలో చేపట్టిన పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. వివిఐపి, వీఐపీల రాక సందర్భంగా విమానాశ్రయం మరియు హెలిపాడ్ల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, డస్ట్ బిన్ల ఏర్పాటు, బారికేడింగ్, భక్తులకు త్రాగునీటి వసతి, భోజన వసతి, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, పవర్ సప్లై, రహదారుల ఏర్పాటు, మెడికల్ క్యాంప్స్, డ్వాక్రా బజార్ ఏర్పాటు తదితరాలపై సమగ్రంగా వివరించారు. చిత్రావతి రివర్ ను చాలా వరకు సుందరీకరణ చేశామని, ఇంకనూ అక్కడ రోడ్డు వర్క్ జరుగుతోందని అది రేపటికి పూర్తవుతుందని వివరించారు. త్రాగునీరు, భోజన వసతి నిరంతర విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగు దొడ్ల వంటి ఏర్పాట్లు, పారిశుధ్యం పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు పుట్టపర్తి రావడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 200 బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాత్కాలిక వసతి మరుగుదొడ్లు వాహనాల పార్కింగ్ లలో చేస్తున్న ఏర్పాట్లపై వివరించారు. పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపకం ఇతర ముఖ్యమైన డిపార్ట్మెంట్ లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తున్నట్లు వివరించారు. పుట్టపర్తి లో అక్కడక్కడ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్యాంప్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులను అందులో ఉంటారని,ఎక్కడైనా ఏదైనా అవసరం, సమస్య వచ్చినప్పుడు కంట్రోల్ రూమ్ ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందించి పరిష్కార చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వివిధ అంశాలలో తీసుకున్న చర్యలను కూడా కలెక్టర్ వివరించారు.
సమావేశంలో ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాలకు వివిఐపి, విఐపి ల రాకను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రణాళిక ప్రకారం వాహనాల మూమెంట్ ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. వివిధ అంశాలలో తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతికి వచ్చే లక్షలాది భక్తులకు గుర్తుండి పోయాలా ఉత్సవాల నిర్వహణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో చేపడుతున్న పనులకు సంబంధించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో... రాష్ట్ర రవాణా ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణ బాబు, పర్యాటక యువజన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, డిఐజి షిమోషి భాజ్పై, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, జిల్లా అధికారులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.


## పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాం



**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తో వరికూటి నవీన్**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ కి చెందిన ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు రాయదుర్గం పట్టణానికి చెందిన యువనాయకుడు వరికూటి నవీన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు. విజయవాడ తాడేపల్లి గూడెంలోని నివాసంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మంగళవారం వ్యక్తిగతంగా కలిసినట్లు ఆయన తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులైన తన తండ్రి వరికూటి అంపారెడ్డి కూడా నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మరియు పార్టీ సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథ్ రెడ్డి లు చేపట్టే పార్టీ కార్యక్రమాల్లో కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు చెప్పానన్నారు. అలాగే నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ బలంగా ఉందని, రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతుందని, వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా విజయం తథ్యమని జగన్ మోహన్ రెడ్డి కి వివరించినట్లు ఆయన తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ఎస్. ముదిరెడ్డిపల్లి మంగళ వారం రాత్రి గ్రామస్తు లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ బాలికలకు మైనర్ వివాహం చేయకూడదని, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై పోక్స్ చట్టం కింద అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని, ఈ నెంబర్కు ఎవరైనా అనుమానితులు ఫోన్ చేసి ఏమైన బటన్లు నొక్కమంటే మాయ మాటలు నమ్మవద్దని, వారు చెప్పిన విధంగా చేస్తే మీ ఖాతాలోని డబ్బును కొట్టేస్తారంటూ హెచ్చరించారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. మీ సమస్యల పరిష్కారం కోసం మేమున్నామని, చట్టానికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కొండూరు గంగమ్మ గుడిలో చోరీ ...

**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొండూరు గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న గంగమ్మ ఆలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు ఆలయంలోని హుండీ నీ పగలగొట్టి నగదును దోచుకెళ్ళారు దాదాపు 50 వేల రూపాయలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు ఈ విషయమై లేపాక్షి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## భక్త కనకదాస జయంతిని విజయవంతం చేయండి



**అనంతపురం మేజర్ న్యూస్ :** కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస జయంతిని ఈనెల 16 శింగనమల మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు కురుబ పెద్దలు నిర్ణయించారని సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం నాయకులు మాట్లాడుతూ కురుబల ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు .. కురుబలందరూ గౌరవించుకొని.. స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ జయంతి కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామంలోని కురుబ కులస్తులు, కులపెద్దలు హాజరై జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం మండల అధ్యక్షులు మంకేన నాగేంద్ర , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాళ్ల నాగేంద్ర, కురుబ సంఘం నాయకులు పట్నం నగేష్, అవిలిగొండ చలపతి, పెరవలి పోతలయ్య, బండమీదపల్లి చంద్రాయుడు, బ్యాళ్ల శ్రీనివాసులు, లోలూరు నారాయణ స్వామి, బండమీదపల్లి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపు కూడేరులో ప్రత్యేక విద్యుత్ అదాలత్

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్:** కూడేరులో ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈఈ తెలిపారు. ఈనెల 13వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ గా మాజీ జడ్జ్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులుగా మధు కుమార్, సాంకేతిక సభ్యులుగా శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులుగా విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.


ప్రత్యేక విద్యుత్ అదాలత్
13-11-2025 గురువారం

## ప్రజాశక్తి విలేఖరి పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి కి పాత్రికేయులు వినతి



**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారి తప్పులను బహిర్గతం చేస్తే జర్నలిస్టుల పై దాడులకు పాల్పడడం శోచనీయమని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళ వారం కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి నీ పాత్రికేయులు కలిసి వినతి పత్రం అందజేశారు. చిలమత్తూరు మండలం లో జాతీయ రహదారి నుంచి తుమ్ములకుంట వెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ తరపున రూ 45 లక్షలతో సిసి రోడ్డు మంజూరైంది. ఈ పనులు దక్కించుకున్న టిడిపి నాయకుడు నాగరాజు యాదవ్ నాసిరకంగా పనులు చేస్తున్నారు. ఈ విషయాన్ని చిలమత్తూరు మండల ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న శంకర్ వార్త కథనాలు ద్వారా వెలుగులోకి తీసుకొ చ్చాడు. దీంతో విచక్షణను కోల్పోయి సదరు కాంట్రాక్టర్ నాగరాజు యాదవ్, అతని కుమారుడు హరీష్ తో కలిసి దారిలో కాపుకచి శంకర్ పై ఆదివారం దాడికి పాల్పడటంతో పాటు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులును సైతం భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ ఘటనను కదిరి జర్నలిస్టులుగా తీవ్రంగా ఖండిస్తున్నాము. దాడికి పాల్పడిన నాగరాజు యాదవ్ , హరీష్ లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పాత్రి కేయులు ఫారుక్, శ్రీనివాసులు, రవి కుమార్,సునీల్ కుమార్, రహంతుల్లా, నాగేష్, ఎల్లంరాజు, హరిచంద్ర, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



## శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని శాంతిని కేతన్ ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ నందు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం మంగళవారం పాఠశాల అధినేత మోమిన్ సలీం భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమా లవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత మామెంట్ సలీం భాష మాట్లా డుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు మొహిద్దిన్ అహ్మద్ అబుల్ కలాం అనేది ఆయన బిరుదు ఆజాద్ అనేది కలం పేరు 188 నవంబర్ 11వ తేదీన అబుల్ కలాం ఆజాద్ మక్కాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు ఆలియా బేగం హయిరుద్దీన్ అహ్మద్ , మౌలానా అరబిక్ హిందీ ఉర్దూ పర్షియన్ బెంగాలీ మొదలుకు అనేక భాషలలో ప్రావీన్యుడు భారతదేశ స్వాతంత్ర సమపాటిన కొరకు కీలకమైన పాత్ర వహించారు. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సలీం భాష గ అన్నారు. అదేవిధంగా 1920లో భారత్ జాతీయ కాంగ్రెస్లో ప్రవేశించారు 1923లో ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యక్షంకు అధ్యక్షు డిగా ఎన్నికయ్యారు. ఖిలాఫ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని దాదాపు పది సంవత్సరాలు పాటు జైలు శిక్షను అనుభ వించారు. స్వాతంత్రం అనంతరం ఏర్పడిన ప్రభుత్వంలో సుదీ ర్ఘంగా 11 సంవత్స రాల పాటు విద్యాశాఖ మాత్యులుగా పనిచేసి దేశములో విద్యా సంస్కరణలు విశిష్ట కృషి చేశారు. కార్య క్రమంలో శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై చర్యలు తీసుకోవాలి.. రాంప్రసాద్ నాయక్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** గాండ్లపెంట తాసిల్దార్ బాబురావు విధులకు ఆటంకం కలిగించిన మలమీదపల్లి పంచాయతీ కోటూరు యువకుడు రామాంజనేయులపై చర్యలు తీసుకోవాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ పోలీసు అధికారులను కోరారు. బి. రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ తహశీల్దార్ బాబురావు వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్న సమయంలో విధులకు ఆటంకం కలిగించిన రామాంజనేయులు పైన తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దౌర్జన్యం చేసేలా యువకుడు వ్యవహరించారని ఆరోపించారు.

# సామరస్యంగా మండల సర్వసభ్య సమావేశం

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 11:** స్థానిక మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మరియు మండల ప్రజా పరిషత్ అధికారి రామారావు నేతృత్వంలో మండల సర్వసభ్య సమావేశం సామరస్యంగా జరగడంతో వైకాపా ప్రజా ప్రతినిధులు గప్పుప్ గోవిందం మాదిరి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి మరియు ఏపీఐసీసీ డైరెక్టర్ కోళ్ల కంద రామకృష్ణ పాల్గొన్నారు. అధికారులు ఎప్పటి సమావేశం మాదిరి తాము చేసిన పనులకు మరియు ప్రణాళిక చేయు పనులకు వివరణ ఇచ్చుకుంటూ ముందుకు సాగారు. ముఖ్యంగా ఆలద పల్లి గ్రామపంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు కంచప్ప మాట్లాడుతూ పండించిన పంట ఇంటికి వస్తే రైతులు కళ్ళల్లో ఆనందం కలుగుతోందని, కానీ ఆ రైతు పండించిన పంట ఇంటికి రావాలంటే దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఆ సమస్యను సంబంధిత అధికారులు తీర్చాలని చర్చను లేవదీశారు. అందుకు ప్రతికూలంగా స్పందించిన మండల తాసిల్దార్ లక్ష్మీ నరసింహ పట్టా భూమి అయితే కచ్చితంగా రైతు అనుమతి తప్పనిసరి అలా కాకుండా దీ పట్టా భూమి అయితే కచ్చితంగా దారి ఇవ్వదల్చిందేనని అందుకు మా సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం ఆర్టీసీ వాళ్ళకి ఎలాంటి సమస్య లేవే లేవంటూ కూర్చున్నారు. బసవనపల్లి ఎస్సీ కాలనీ నందు 11 కెవి మరియు 33 కెవి వైర్లు స్థానిక ఎస్సీ కాలనీ ఇండ్ల మీద వెళ్లడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనతో గురి అవుతున్నారని ఆ సమస్యను తీర్చాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు ఈరన్న విద్యుత్ అధికారి సిద్దేశ్వర కు సూచించారు. ఆ సమస్యకు ప్రతికూలంగా త్వరలోనే ఓ ప్రణాళిక సిద్ధం చేసుకుని తెలిపారు. వ్యవసాయాధికారి మంజునాథ్ మాట్లాడుతూ ఈ క్రాపింగ్ జరుగుతున్నాయని, హేమావతి పంచాయతీ రైతుకు కిసాన్ డ్రోన్ సబ్సిడీ ద్వారా అందించామని





రైతు వాట రెండు లక్షలు ప్రభుత్వ రాయితీ సబ్సిడీ ఏడు లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. ఖరీఫ్ నందు రాగులు కందులు వేరుశనగ పంపిణీ చేశామన్నారు. మండలంలో 32వేల ఎకరాల్లో వేరుశనగ కందులు పత్తి రాగులు ఉల్లి తదితర పంటలు రైతులు వేసుకున్నారు. పీఎం కిసాన్ నమోదు ప్రక్రియలో భాగంగా రైతులకు రీ అప్లోడింగ్ జరుగుతున్నాయని సరైన ఆధారిత నకలు అందజేస్తే పీఎం కిసాన్ సైట్ నందు నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ అన్నారు. మండల కేంద్రంలో పాల డైరీ కేంద్రం ఏర్పాటు చేయాలని సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ కోరారు. అనంతరం హౌసింగ్ అధికారి త్రిశూల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఇల్లు లేని నిరుపేదలు కొత్త ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సారక్క నరసింహామూర్తి, మండల తాసిల్దార్ లక్ష్మీనరసింహ, సర్పంచులు నాగవేణి హితేంద్ర, గోవిందప్ప, ఎంపీటీసీలు హనుమంతరాయప్ప, నాగభూషణ్, నగేష్, కెంచప్ప, నారాయణ గౌడ, ఓంకార స్వామి , కో ఆప్షన్ సభ్యులు రసూల్ బాషా, అధికారులు అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ ఆరాధ్య, విద్యుత్ అధికారి సిద్దేశ్వర, ఏపీఎం ముత్యాలప్ప, ఏపీవో శివన్న, ఎంఈఓ సత్యనారాయణ, డాక్టర్ అంబరీష్, వార్డెన్లు మాదేవి, వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు నరేష్ బాబు, గౌరమ్మ, నాగవేణి, వీరన్న, యోగానంద, సురేష్, శివప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హాజరైన అతిథులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు.

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పాల వెల్లువ

### పాడి రైతులకు చేయూత డాక్టర్ జి వెంకటేశులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పాడి పరిశ్రమ ద్వారా రైతాంగానికి, పాడి పెంపకం దారులకు నికరమైన అదనపు ఆదాయ కల్పనకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ నిర్వాహణ అధికారి డాక్టర్ జి వెంకటేశులు తెలిపారు. మంగళ వారం మండల పరిధి లోని సానేవారిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశులు మాట్లాడుతూ వ్యవసాయం, పాడి పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, పాడి పెంపకం దారులకు అదనపు ఆదాయం కల్పన కొరకు వారికి లింగ నిర్ధారణ వీర్యాన్ని అందివ్వడం జరుగుతుందని తద్వారా పాడి పెంపకం దారులు వారు కోరుకున్న నాణ్యమైన మేలు జాతి రకపు పెయ దూడలు పొందే అవకాశం ఉందన్నారు. లింగ నిర్ధారిత వీర్యాన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తద్వారా రైతులకు మేలు జాతి అధిక దిగుబడినిచ్చే



వెయ్యదూడలు వచ్చు అన్నారు, పశువైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ పశు వులలో గర్భ కోశ వ్యాధుల నివారణకు అవసరమైన సూచనలు పశుపోషణ యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం సుమారు 60 పశువులకు గర్భ కోశ వ్యాధులను పరిశీలించారు. 20వేల రూపాయలు విలువ చేసే మందులు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రామేశ్వరరావు, కూటమి నాయకులు, పాడి రైతులు, పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలంలోని అచ్చామియాపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టుబడి గౌస్లాజమ్ మాట్లాడుతూ ప్రపంచంలో అణుబాంబు లాంటి శక్తివంతమైన ఆయుధం ఏదైనా ఉందంటే అది కేవలం విద్య మాత్రమే. ప్రపంచాన్ని జయించాల న్నా, చంద్రుడిపై ఎగరాలన్నా, ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడాలన్నా, దేశ జీడీపీ పెరగాలన్నా, కుటుంబ సంక్షేమం, జ్ఞాన సముపార్జన, మానవ సంబంధాలు, శాంతి స్థాపనతదితరాలన్నిటికీ మూలం విద్య మాత్రమే. కలాం ఆజాద్ జయంతినే నేడు 'జాతీయవిద్యా దినోత్సవం'గా జరుపు కుంటున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మౌలానా ఆజాద్ కీలక పాత్ర పోషించారు. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి తోడుగా నిలిచారు. 1920లో భారత జాతీయకాంగ్రెస్ లో ప్రవేశించారు. ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పదేళ్ల జైలు శిక్ష




అనుభవించారు. స్వాతంత్ర్య సంతరం తొలి విద్యా మంత్రిగా పదకొండేళ్ల పాటు విశిష్ట సేవలందించారు. ఆజాద్ విద్యా సంస్కరణలు నేటికీ ఆదర్శనీయం. దేశంలో సంస్కృతీ సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్య వికాసానికిఅనంతరం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హెచ్ఎం కట్టుబడి గౌస్ లాజమ్ కు , ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్ శర్మాద్ వలి గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సన్మానించారు. విద్యార్థులకు సీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా మౌలాన అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**కదిరి, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కె ఎస్ షానవాజ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోదులు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. మౌలాన అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. కె . ఎస్. షానవాజ్ మాట్లాడుతూ మౌలా నా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్రం కోసం చేసిన కృషి , భారతదేశంలో విద్య , అక్షరాస్యత ఉద్యోగ అవకాశాలు కోసం, చేసిన కృషి, ని గుర్తుచేస్తూ ఈ యొక్క మహా నేతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లాబకష్, నల్లచెరువు మండల అధ్యక్షుడు బాబా, కదిరి రూరల్ మండల అధ్యక్షుడు నాగేంద్ర, 33 వ వార్డు ఇన్చార్జి నాగరాజు, సుహేల్, సాబీర్, షబ్బీర్, మైను, బబ్లు, మహమూద్, శంకర తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈదులబలాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సోమందేపల్లి మండల వ్యవసాయ అధికారి విజయభారతి మాట్లాడుతూ రబీలో సాగు చేసే పంటలు వరి , మొక్క జొన్న, వేరుశనగ పంటలలో విత్తన శుద్ధి ,విత్తన మో తాదు, యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. కందిలో మరుకా మచ్చల పురుగు నివారణకు క్లోరో పైరిపాస్ 2 ఏం ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.విజయ భారతి, ఏఈఓ అలేఖ్య , రైతులు నరసింహ మూర్తి ,అంజి, వి ఏ ఏ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## బడి బయట ఉన్న విద్యార్థిని బడిలో చేర్చిన ఎంఈఓ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మా నాయన పాలెంకు చెందిన సంజన అనే బడి ఈడు విద్యార్థి అని వార్య కారణాల వలన బడిబయట ఉండ డానికి గుర్తించిన ఎంఈఓ రమణప్ప మంగళవారం మల్లే పల్లి ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలందరూ తప్పని సరిగా బడిలో ఉండా లని, తిమ్మానాయన పాలెం కు చెందిన సంజన స్థానిక ప్రభు త్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతుండగా అని వారి కారణాల వలన పాఠశాల నుండి తీసి తీసుకొని వేరే పాఠశా లలో చేరకపోవడానికి గుర్తించి, విద్యార్థినీ గ్రామానికి వెళ్లి వారి తల్లిదండ్రులను ఒప్పించి విద్యార్థి వయసు, పాఠశాలల రికార్డుల మేరకు ప్రత్యేక వినతి మేరకు మల్లేపల్లి ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతిలోచేర్పించడం జరిగిందని ఎంఈఓ రమణప్ప తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలందరూ తప్ప నిసరిగా బడిలో ఉండాలని, బడి ఈడు పిల్లలు బయట ఉన్న గుర్తించి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం బడి ఈడు పిల్లలను బడిలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.



### మండల సర్వ సభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో

# హాజరు కాని సర్పంచులు ఎంపీటీసీలు

- ●ఎవరిని నాశనం చేయడానికి డిప్యూటీ ఎంపీడీవో కంకణం కట్టుకున్నాడు అంటున్న గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు
- ●విభజించు పాలించు అనే మంత్రాన్ని ఈ అధికారి పాటిస్తున్నాడా???



**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో కరువు మండలం గా పేరుపొందిన పరిగి మండలం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రెడ్డప్ప అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ సవిత జడ్పిటిసి శ్రీరాములు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అయితే ఇక్కడ 14 పంచాయతీలుగాను సర్పంచులు ఎంపీటీసీలు పూర్తిస్థాయిలో ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఇక్కడ రాజకీయ పార్టీ నాయకుల మధ్య ఎటువంటి గొడవలు లేకున్న డిప్యూటీ ఎంపీడీవో గ్రామాల్లో సర్పంచులు పని చేపించిన పనులకు బిల్లులు పెట్టించడం లేదు ఎందుకంటే ఇతను విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తున్నాడు సర్పంచులు వడ్డీలకు డబ్బులు తీసుకొని గ్రామం ఆరోగ్యంగా ఉండాలి అని పనులు చేపిస్తే , పని పూర్తయిన బిల్లులు పెట్టుకోవడానికి అడ్డుపడుతున్నాడు కార్యాలయం చుట్టూ సర్పంచులు ఎంపీటీసీలు మరికొంతమంది కాంట్రాక్టర్లు ఆఫీసులు చుట్టూ ప్రతి రోజు చెప్పులు అరిగేలా తిరుగుతున్న బిల్లులు పెడతాం అని చెప్పడం పంపించడం ఇంకా ఎక్కువగా మాట్లాడితే నేను డిప్యూటీ ఎంపీడీవో.....నాకు సంబంధం లేదు మీ పంచాయతీ సెక్రెటరీనీ వెళ్లి అడగండి అని చెప్పడం . సూపర్ స్టార్ కానీ సూపర్ స్టార్ ఓ ఎమ్మెల్యే మనుషులతో కాల్ చేపించి అధికారులను తిట్టించడం అందరి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అధికారులపై మాట్లాడించడం నిజాయితీగా పనులు చేపించిన మరింతగా సర్పంచులు ఎంపీటీసీలు అప్పులు పలు అవుతున్నారు అయితే ఇతను మాత్రం ఏ పంచాయతీ గ్రామాలు ఏమైపోతే నాకేమీ నా జీతం నాకు వస్తుంది అధికార పార్టీ రాజకీయ నాయకులు దగ్గర మంచిగా ఉన్నాను అనేసి మండలాన్ని సర్వనాశనం చేస్తున్నాడు అని ఎంపీటీసీ మారుతి రెడ్డి మోద సర్పంచ్ అంజి ధనాపురం సర్పంచ్ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు అయితే ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్ రెండు రోజులు సెలవులో ఉన్నారు ఈ విషయంపై ఎంపీడీవో రెడ్డప్ప సమావేశంలో సభ్యుల కోరిక మేరకు డిప్యూటీ ఎంపీడీవోకు చరవాణి ద్వారా సంప్రదిస్తే టీడీపీ ఫైవ్ మ్యాన్ కమిటీ ఒప్పుకుంటే సర్పంచులతో మాట్లాడుతానని సభలో అందరూ వింటుండగా చరవణిలో సమాధానం తెలిపారు. ఇక్కడ ఫైవ్ మ్యాన్ కమిటీ అనేది ప్రజలు తమ ఓటు హక్కుని వినియోగించుకొని గెలిపించుకున్నది కాదు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు ఎన్నుకున్న వారు అన్నది మర్చిపోయి మాట్లాడుతుండటం చాలా బాధాకరం అని అక్కడున్న సభ్యులు తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా సుల్తానా ఎంపీడీవో రెడ్డప్ప సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి

## స్థలం కేటాయించండి

**అగళి మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టాపన కొరకు అగళి లో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మంగళవారం ఆగళి మండలంలోని బలిజ కులస్తులు తహసిల్దార్ సుబ్బారావుకు వినతి పత్రం సమర్పించారు. అగలి గ్రామంలోని మెయిన్ బజార్లో గాని, హైవే రోడ్డులో గాని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గాని ప్రభుత్వ స్థలాన్ని శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టాపన కొరకు మంజూరు చేయాలని అదేవిధంగా విగ్రహ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని బలిజ కులస్తులు తాసిల్దార్ ను కోరారు. ఇందుకు తహసిల్దార్ సుబ్బారావు సానుకూలంగా స్పందించారని త్వరలో స్థలం కేటాయించనున్నట్లు వారు తెలిపారని బలిజ కులస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి అగళి మండల జనసేన అధ్యక్షుడు భాను ప్రకాష్, ఆలూడి మాస్టర్ నరసింహప్ప,గోవిందరాజు, హరీష్, ఆనంద్, లేత్ రంగనాథ,మారుతి, పాపన్న,అగళి రంగనాథప్ప,పూల వ్యాపారి నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

### నివాస గృహం లేని పేదలకు

## ఆవాస్ యోజనలో నూతన గృహాలు..

**సర్వే నిర్వహిస్తున్న ప్రభుత్వాధికారులు**

**మడకశిర రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలలో భాగంగా..ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు లేని వారికి నూతన పక్కా గృహాలు మంజూరు చేస్తున్న సందర్భంగా..మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల గౌడనహళ్లి,గ్రామపంచాయతీ,లోని జమ్మాని పల్లి,గ్రామంలో మంగళవారం రోజు ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు.సర్వే ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆవాస్ యోజన పథకం ద్వారా నూతన గృహాల కొరకు వివరాలు సేకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మనోజ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గజేంద్ర,డీలర్ మహబూబ్ బాషా,క్లస్టర్,కన్వీనర్ మురళి బాబు,మరియు స్థానిక కూటమి నాయకులు రామచంద్రప్ప,మాజీ వార్డ్ మెంబర్ బడిగి రంగప్ప,కో కన్వీనర్ గంగాధర్,జనసేన నాయకులు,ప్రసాద్,టిడిపి నాయకులు, రామాంజనేయులు శివప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన ఎంఈఓ..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల తురకవాండ్లపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాలకు సక్రమంగా రాకపోవడం తో పాటు ఎప్పుడో ఒకసారి పాఠశాలకు చుట్టం చూపులా వచ్చినా కూడా విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక గ్రామ ప్రజలు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే,ఎంఎస్,రాజు దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజు వెంటనే స్పందించి ఎంఈఓ,కు ఆదేశాలు పంపించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంఈఓ,భాస్కర్,మంగళవారం రోజు తురకవాండ్లపల్లి,పాఠశాలను సందర్శించి పూర్తి వివరాలు సేకరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.అనంతరం ఎంఈఓ, మాట్లాడుతూ..త్వరలోనే ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

